వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 23, ఏప్రిల్, 2023 16 పేజీలు

## ప్రజల మధ్య మతచిచ్చు పెడుతున్న బిజెపి



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
16లో..

# కంచే చేను మేస్తే కాపలా ఎవరు!



2 లో..

అడవిని నరకవద్దని ప్రభుత్వం హెచ్చరిస్తుండగా మరొక వైపు నరికివేత


పరోక్షంగా ఫారెస్టు అధికారులే ప్రోత్సహిస్తున్నట్లు సమాచారం

పసరా డివిజన్‌లో మండల శాఖ అధికారి మౌనం వెనుక ఆంతర్యం ఏమిటి ..?

ముడుపులు ముడితే చాలు నరికివేత వైపు చూడరు

రంగాపురం వెళ్తుండగా రోడ్డు పక్కనే పోడు సాగు అవుతున్న వైనం

తాడ్వాయి, ప్రభాతవార్త : కంచె చేను మేస్తే కపలా ఎవరూ అనే చందంగా అడవుల రక్షణ మారిందని ఆరోపణలు వస్తున్నాయి. ఇంటి యజమానినే దొంగల్లో కలిస్తే కుటుంబ సభ్యులైన ఫారెస్టు కింది స్థాయి అధికారులు ఏం చేస్తారని విమర్శలు వస్తున్నాయి. మండలానికే పెద్ద దిక్కు అయిన ఓ అధికారి ఆఫీసును వదిలేసి పట్టణాలకు, నగరాలను సరిహద్దులు దాటి రోజుల కొలది మకాం పెట్టడం.. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలియకపోవడం ఆశ్చర్యం వేస్తుంది.



## ఉమ్మడి జిల్లాల్లో ఘనంగా రంజాన్ వేడుకలు

జిల్లాలో రంజాన్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయా ప్రార్థనా మందిరాలల్లో రద్దీ నెలకొంది. మసీదులు, దర్గాల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దీంతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లువిరిసింది. ముస్లిం సోదరులు ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



వివరాలు లోపలి పేజీల్లో



2 లో..

# ఎమ్మెల్యే అనుచరుడి ఆగడాలు

అధికారుల సహకారంతో భూ ఆక్రమణ

ప్రభుత్వ భూమి బంధం చెరువు పూడ్చివేత

ఆందోళనకు దిగిన భూబాధితులు

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త

ఇటీవల కొంతమంది అధికారపార్టీకి చెందిన నాయకులు ప్రజాప్రతినిధుల అండతో ప్రభుత్వ భూములను పట్టాభూములుగా మార్చుకొని యదేచ్ఛగా ఆక్రమించుకుంటున్నారు. ఇదే సంఘటన డోర్నకల్ శివారు ప్రాంతంలో 300సర్వే నెంబర్‌లో సుమారు 17ఏకరాల ప్రభుత్వ భూమి ఉండగా అందులో 2ఏకరాల బూమి బంధం చెరువు బాగంలో ఉంది. అయితే గత కొన్నిసంవత్సరాల క్రితం నుండి కొంతమంది దళితులు ఆ ప్రభుత్వ భూమిని వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు.

## మహిళల ఆర్థికత కోసం.. మహిళ సమ్మాన్ సేవింగ్ స్కీం



16లో..

కేంద్ర బడ్జెట్‌లో ప్రతిపాదన, చిన్న మొత్తాల పొదుపు పథకం

ఆర్థిక ప్రయోజనాల కోసం తపాలశాఖ ద్వారా సేవలు ముమ్మరం

గంగారం పోస్టాఫీస్ పరిధిలో అవగాహన సదస్సు

## భట్టి పాదయాత్రను విజయవంతం చేయండి

మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి



16లో..

# వడగండ్లతో రైతుకు కడగండ్లు



16లో..

భారీ ఎత్తున వరిపంట నష్టం

లబోదిబోమంటున్న రైతులు

నేలకొరిగిన మామిడి

# కంచే చేను మేస్తే ... కాపలా ఎవరు!



(మొదటి పేజీ తరువాయి..)

మండల కింది స్థాయి అధికారులకు పెంచుకానీ జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో చెప్పకపోవడం విడ్డూరంగా ఉంది. జిల్లా స్థాయి ఉన్నతాధికారుల దృష్టికి పోలేదు. కాబట్టి ఈ పెద్దాయన ఆడిందే ఆట .. పాడిందే పాట అనే చందంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. మా పట్టింపు లేకుండా ఏదైన ఉంటుందా అనే చందంగా వ్యవహార శైలీ నడుస్తుంది. అడవులకే గ్రామస్తులు వెళ్ళొద్దు. కేసులు పెట్టి జైలులకు పంపిస్తామని మొదటగా హెచ్చరించారు. కానీ ఆఫీసు నుండి సిబ్బంది బయటకు రాగానే ఆ మాటలు ఆఫీసులోనే వదిలివేస్తున్నారు. మండలం పరిధిలోని గ్రామాలకు విధులు నిర్వహణకు వెళ్తారు. రోడ్డుపై నిలబడి ఉండగానే బేస్‌మెంట్ రాళ్ళు, ట్రాక్టర్‌లలో వాగులోని ఇసుకను కూలీలతో ట్రాక్టర్‌లలో నింపి వాళ్ళ ఎదుటనే ఇసుక ట్రాక్టర్‌లు వెళ్తుంటాయి. ఇదేమిటని ఎవరైనా ఫారెస్టు అధికారులను నిలదీస్తే అది మా ఏరియా కాదు .. వేరే వాళ్ళ ఏరియా తనకెందుకని వదిలేశామని చెప్తుంటారు. అది కాదు కకదా .. అక్కడ జరిగేది గంట ముందే అతనికి ఫోన్ ద్వారా మామూళ్ళు ముట్టచెప్పడం జరుగుతుంది.

### మళీ అడవి నరికివేత .. అధికారులు మౌనమే ..

అడవుల నరికివేత మళ్ళీ సాగుతూనే ఉంది. అధికారులు మౌనంగా ఉంటారు. వారి దృష్టికి వస్తే ఫలానా ఏరియాలో అడవి నరికితే ట్రాక్టర్‌లతో చెట్లను తొలగించే ఇదంతా మండల స్థాయి అధికారికి తెలుసు. దానికి మేము ఏమీ చయలేమని కింది స్థాయి సిబ్బంది అనడం జరుగుతుందఇ. రంగారాం వెళ్ళే దారిలో మూలమలుపు వద్ద ఎడమ, కుడి వైపున ఏడాది క్రితమే చెట్లు నరికి ట్రాక్టర్‌లతో తరలించెను. అయినా ఈ విషయమై పెద్దా ఆయన పట్టించుకోకపోవడంతో చేతులు తడపలేదా అని అనేమానాలు వస్తుదన్నారు.

### అడవులు కాలడం, చెట్లు నరికివేతపై పట్టింపేది ..

అడవులు కాలడం, చెట్లను నరికివేతపై ఉన్నతాదికారుల పట్టింపేలేకుండా పోయిందని ఆరోపణలు వస్తున్నాయి. తాడ్వాయి నుండి ఇమ్మడిగూడెం దాక అడవులు కాలడం జరుగుతుంది. అదేవిధంగా తాడ్వాయి క్రిసులో చెక్‌పోస్టు అవతలి నుండి కొండపర్తి, వట్టివాగు, జలగలంఛ లవ్వాల బస్టాడ్ దాక అడవులు అంటుకుని కాలుతున్నాయి. మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఈ సంఘటన జరుగుతుంది. మంటలను ఆర్పిన దాఖలాలు లేవంటుంన్నారు. మంటలు అంటుకుని చెట్లు కాలిపోయిన్నా పట్టించుకోకపోవడం అటవీ శాఖ అధికారుల పనితీరుకు అద్దం పడుతుంటుందంటున్నారు. ఇదేచోద్యమో పట్టించుకునే నాథుడే లేడని కరువయ్యాడని వాపోతున్నారు. కందకు లేని దురద కత్తి పీటకు ఎందుకు అనే చందంగా అడవి శాఖ అధికారుల పనితీరు నడుస్తుంది.

# ఎమ్మెల్యే అనుచరుడి ఆగడాలు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ క్రమంలో అధికారపార్టీకి చెందిన మండలస్థాయి నేత డోర్నకల్ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ ముఖ్య అనుచరుడైన వ్యక్తి ఆ భూమిని అధికారుల సహకారంతో 6.24ఏకరాల భూమిని పట్టాచేసుకున్నాడని భూబాధితులు ఆరోపించారు. అందుకే శుక్రవారం భూమి కోల్పోయిన బాధితులు బంధం చెరువుతోపాటు పెద్దచెరువు అలుగు కింది భాగాన్నిమట్టితో చదును చేస్తున్న క్రమంలో అడ్డుకున్నారు. గతంలో ఈ భూమిపై రెవిన్యూ అధికారులు సర్వేచేసినా ఇప్పటికీ పూర్తిసమాచారాన్ని తెలియపరుచకపోవడం వెనుక మర్మం ఎంటని బాధితులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై తహశీల్దారు ఎలాంటి సమాదానం చెప్పకుండా మళ్లీ సర్వే చేయిస్తామని దాటవేశ దోరణిలో సమాదానం చెపుతున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కారణం అధికార పార్టీ నేత, ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు కావడమే అధికారులు ఎలాంటి చర్యలకు పూనుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. బంధం చెరువను పూడ్చుడం వలన సమీపంలో ఉన్న పెద్దచెరువు కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని దీంతో రైతులకు పూర్తిస్థాయిలో నష్టం జరుగుతుందని ఆరోపించారు. అదే సమీపం నుండి



రైతుల వ్యవసాయ భూములకు వెళ్లేందుకు డొంకదారి ఉండేదని, దాన్ని పూర్తిగా ఆక్రమించుకున్నారని ఆరోపించారు. అయితే ఆ వ్యక్తికి సంబందించిన భూమి సర్వే నెంబర్ వేరే ఉందని అయినా తన అధికార అండగా దౌర్జన్యంగా ఆక్రమించుకుంటున్నారని అన్నారు. గ్రామం నుండి వచ్చే మురికినీటి మొరిని ఆక్రమించారన్నారు. పెదోళ్ల భూములు అక్రమాలతో అన్యాక్రాంతం అవుతున్నాయని, ఇప్పటికైనా అధికారులు కబ్జాకు గురవుతున్న చెరువులను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# గ్రీన్ భద్రాద్రి కల్పవృక్షం ప్రారంభించిన ఏఎస్పీ పారితోష్ పంకజ్

భద్రాచలం ప్రభాతవార్త:

ప్రపంచ ధరిత్రి దినోత్సవం(వరల్డ్ యర్త్ డే) సందర్భంగా శనివారం గ్రీన్ భద్రాద్రి భద్రాచలం ఆధ్వర్యంలో భద్రాచలం ఎఎస్పీ పారితోష్ పంకజ్ ఐపీఎస్ చేతులమీదుగా శ్రీ ఆభయాంజనేయస్వామి పార్క్ ప్రాంగణంలో ఒక ఫ్లమోరియా మొక్క నాటి, అనంతరం గ్రీన్ భద్రాద్రి కల్పవృక్షం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎఎస్పీ మాట్లాడుతూ.. గ్రీన్ భద్రాద్రి వారు గత 12 సంవత్సరాల నుండి మొక్కలు నాటటం, వాటి సంరక్షణ చేయటం ద్వారా పర్యవరణ పరిరక్షణ ఆవశ్యకతను ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆచరణరూపంలో తెలియజేశారని, శనివారం ప్రారంభించిన గ్రీన్ భద్రాద్రి కల్పవృక్షం నన్ను ఎంతగానో ప్రభావితం చేసిందని, నా దగ్గర కూడా దుస్తులు ఉన్నాయని, వాటిని వీరికి అందజేస్తానని, ఇదే విధంగా భద్రాచలంలోని ప్రతి ఒక్క పౌరులు ఈ కల్పవృక్షం స్టాల్ నందు తమ ఇంటిలో ఉన్న ఉపయోగపడే, మనం ఉపయోగించని వస్తువులు అందించటం ద్వారా నిరుపేదలకు సేవ చేసిన వారిమైతామని, ఇటువంటి మంచి కార్యక్రమంలో నేను భాగస్వామినవ్వటం గర్వంగా ఉందని,



భవిష్యత్‌లో గ్రీన్ భద్రాద్రి వారు మరిన్ని ప్రజాహితమైన కార్యక్రమాలు చేపట్టాలని కోరుకుంటూ మా వంతు సహకారం అంది స్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడుసుమిల్లి జగదీష్, తెలంగాణ సైనిక బోర్డు డైరెక్టర్ తిప్పిన సిద్దులు, గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు కామిశెట్టి కృష్ణార్జునరావు, ప్రధాన కార్యదర్శి చారుగుళ్ళ వెంకట నాగభూషణం, కోశాధికారి శ్రీరంగం సంపత్, ఫౌండర్ బొలిశెట్టి రంగారావు, గౌరవాధ్యక్షులు జి.శివశంకర్‌రావు, పల్లింటి దేశప్ప, గోళ్ళ భూపతిరావు, భోణాల నాగ సూర్య, నారాయణ, కట్టా నాగేంద్రబాబు, భీమవరపు వెంకటరెడ్డి, గోదావరి బోర్వెల్ రంగారెడ్డి, ఉమా శంకర్ నాయుడు, కుంచాల రాజారాం, లయన్స్ క్లబ్ కార్యదర్శి శ్రీనవాస రాజు, చల్లగుళ్ల నాగేశ్వరరావు, విష్ణుమొలకల సుబ్రహ్మణ్యం, తంగేటి కృష్ణా, వీధుల రాంబాబు, బండారు తిలక్, పిఆర్ఓ కడాలి నాగరాజు, తాతోలు దుర్గాచారి, టి.వి. చలం, రామరాజు, బత్తుల సాంబయ్య, భూష ణ్‌రావు, పూసం రవికుమారి, జ్యోతి ప్రియాంక, భాస్కరరావు, సతీ, బి.వి.బాబు పాల్గొన్నారు.

### ఉపవాసదీక్షలు, దైవప్రార్థనలు

# శాంతి సామరస్యానికి వేదికలు

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



పాలకుర్తి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

ఉపవాస దీక్షలు దైవ ప్రార్థనలు శాంతి సామరస్యానికి సర్వమత సామరస్యానికి ప్రతీకలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా మండలకేంద్రంలోని ఈద్గాలో ముస్లింలతో కలిసి పవిత్ర ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు పవిత్ర రంజాన్ ప్రాముఖ్యతను వివరిస్తూనే బీజేపీ ప్రజల మధ్య మత చిచ్చులు పెట్టిరాజకీయ పబ్బం గడుపుకుంటున్నదని, బీజేపీ కుట్రలను సీఎం కేసీఆర్ తిప్పికొట్టి రాష్ట్రంలో సర్వమత సామరస్యాన్ని పెంపొందిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తు ప్రతి ఏటా రాష్ట్రంలోని ముస్లింలకు రంజాన్ కానుకలను పంపిణీ చేస్తూ పేదింటి ముస్లిం మహిళల వివాహం కోసం ప్రభుత్వం షాదీముబారక్ పథకం అందచేస్తుందన్నారు. మసీదులలో ప్రార్థనలు చేసి పదివేలమంది ఇమామ్‌లకు ప్రతినెలా ఐదువేలు అందిస్తుందని, ఈ పథకం కింద ఇప్పటివరకు ఇమామ్ మౌజన్‌లకు ప్రభుత్వం 25కోట్ల రూపాయలు భృతి చెల్లించిందని మంత్రి తెలిపారు. తెలంగాణ వక్ఫ్‌బోర్డు సంస్థలో నిర్మాణాలు, మరమ్మతుల కోసం 53కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ఉర్దూ అకాడమి ఏర్పాటు చేయడమే కాకుండా ఉర్దూ అకాడమి నిర్వహణకు రూ.40కోట్లు కేటాయించినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, జడ్పీ కోఆప్సన్ సభ్యుడు మదార్, సర్పంచ్ వి.యాకాంతరావు, మండలపార్టీ అధ్యక్షుడు పి.నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు..:

రంజాన్ పర్వదిన పండుగ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో ఈద్గాల మసీదుల వద్ద ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు ఆలింగనం చేసుకని అలాయి బలాయి తీసుకున్నారు. రంజాన్ పర్వదినం మనందరిలో సహోదర భావాన్ని పెంపొందిస్తు సమానత్వం, సమైక్యత స్ఫూరినతని నింపాలని ఆకాంక్షిస్తూ అల్లా అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటు రంజాన్‌మాస ఉపవాస దీక్షలను ముగించుకుని ఈద్ ఉల్ ఫీదర్ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి.మదార్, మండలపార్టీ అధ్యక్షుడు పి.నవీన్‌కుమార్, సర్పంచ్ వి.యాకాంతరావు, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి.సర్వర్‌ఖాన్, ముస్కు రాంబాబు, ముస్లిం సంఘాల నాయకులు ఎండి. వహీద్, ఎండి.సలీం, ఎండి.ఖాజా, నీర్, యాకూబ్, మతపెద్దలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బ్రిలియంట్ విద్యార్థులకు ఎల్ఐసీ వారి ప్రతిభ పురస్కారాలు

సారపాక ప్రభాతవార్త:

సారపాకలోని బ్రిలియంట్ స్కూల్‌కు చెందిన విద్యార్థులకు వరంగల్ డివిజన్ (ఎల్ఐసీ) జీవిత బీమా సంస్థ ఈ విద్యా సంవత్సరం చదువులో ప్రతిభను కరబరిచిన హై స్కూల్ విద్యార్థులు ఎం.సాత్విక, టి.రోహిత్‌రెడ్డి, టి.భవ్యశ్రీ, కె.నవనీత్‌కుమార్, సిహెచ్.దుర్గభవానిలకు జీవిత భీమ సంస్థల డివిజనల్ మేనేజర్ విశ్వేశ్వ రరావు ప్రతిభ పురస్కార అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ విశ్వేశ్వర రావు మాట్లాడుతూ.. విద్యార్థులు తాము అనుకు న్న స్థాయిని చేరుకోవడంలో ఎల్ఐసీ సంస్థ విద్యార్థులకు తోడుగా ఉంటుందని, విద్యార్థులు మంచి లక్ష్మాలు పెట్టుకొని క్రమశిక్షణతో తాము అనుకున్న స్థాయికి చేరుకోవాలని, అందుకు తమ సంస్థ స్కాలర్షిప్లు ఇవ్వడంలో కూడా ముందు ఉంటుందని తెలియజేశారు. అనంతరం బ్రిలి యంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎస్ఆర్ మాట్లాడుతూ.. మండలంలో బ్రిలియంట్ విద్యాసంస్థ ఉత్తమ పాఠశాలగా ఎంపిక అవడం ఎంతో సంతోషంగా ఉందని బిఎస్ఆర్ అన్నారు. ముమ్మందు కూడా కష్టపడి పనిచేసి మా స్కూల్ ప్రతిభను ఇంకా ముందుకు తీసుకువెళ్లడానికి మేము కృషి చేస్తాం అన్నారు. జీవిత భీమా సం స్థ వారు విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్స హించడం మరెందరో విద్యార్థులకు మాంᐟగ్దర్శకంగా ఉంది అని, అందుకు బ్రిలియంట్ విద్యాసంస్థల తరపున బిఎస్ఆర్ జీవిత భీమా సం స్థల వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

గూడూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

వ్యవసాయమే జీవనాధారంగా తన భర్తతో నిరంతరం శ్రమిస్తూ గ్రామంలోని వారందరికి నోట్లో నాలుకలా మెదిలిన వివాహిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన మండలంలోని ఏపూరు గ్రామంలో విశాదాన్ని నింపింది. వారం రోజుల క్రితమే ఈ లోకంలోకి వచ్చిన తన మనుమడిని ఆసుపత్రిలో చూపించుకొని వచ్చేందుకు వెళ్లిన మహిళ అనుకోని పరిస్థితుల్లో రోడ్డు ప్రమాదానికి గురై అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. విశయం తెలుసుకున్న ఏపూరు గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆమె కష్టాన్ని, కలుపుగోలు తనాన్ని నెమరువేసుకుంటూ రోదించారు. మండలంలోని ఏపూరు గ్రామ శివారు శివనాయక్ తండాకు చెందిన వాంకుడోతు వీరస్వామి, అచ్చి దంపతులది వ్యవసాయ కుటుంబం. వారికి ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉండగా రెండేళ్ల క్రితం కూతురు వివాహం జరిపించగా గత సంవత్సరమే పెద్ద కొడుకు లక్ష్మణ్‌కు పొనుగోడు గ్రామానికి చెందిన రోజాతో వివాహం జరిపించారు. కాగా వారం రోజుల క్రితమే వారికి పండంటి బాబు జన్మించాడు. చిన్నారికి కొంచెం నలతగా ఉండడంతో శనివారం కోడలిని, మనుమడిని తన స్కూటీపై నర్సంపేట ఆసుపత్రికి తీసుకువెళ్లింది. అక్కడ డాక్టర్‌కు



చూపించిన తర్వాత మందులకు కొంత డబ్బు తక్కువ కావడంతో చెన్నారావుపేట మండలం అక్కలచెడ ప్రాంతంలో ఉన్న తమ బంధువుల ఇంటికి వెళుతున్న క్రమంలో రోడ్డు ప్రమాదం రూపంలో ఆమెను మృత్యువు కబళించింది. రోడ్డు పక్క నే స్కూటీతో ఉన్న ఆమెను ఎదురుగా వేగంగా వచ్చిన ట్రాలీవాహనం ఒకటి ఢీకొట్టడంతో అచ్చి తీ వ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఏపూరు వాసులు తెలిపారు. విశయం తెలుసుకొని దిగ్భ్రాంతికి గురైన ఆమె భర్త, కొడుకు, ఏపూరు వాసులు హుటాహుటిన నర్సంపేటకు తరలివెళ్లారు. బాలింతరాలైన కోడలిని ఒక తల్లిలాగా ఆసుప త్రికి తీసుకువెళ్లిన అచ్చిని మృత్యువు వెంటాడి అనంతలోకాలకు తీసుకువెళ్లిన సంఘటన ఆ గ్రామస్తుల హృదయాలను కలచివేసింది.

## నేరాలు-దారుణాలు

### ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ఐనవోలు,ఏప్రిల్22,ప్రభాతవార్త :



ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఐనవోలు ఎస్సై గుగులోతు వెంకన్న శనివారం తెలిపారు.ఎస్సై తెలిపినవివరాల ప్రకారం నందనం ఆకేరు వాగు నుండి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కుతరలించినట్లు తెలిపారు.ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు.కానిస్టేబుల్స్ రాజు,శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

### క్రికెట్ బెట్టింగులకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

టాస్క్ ఫోర్స్ ఏసిపి ఎం.జితేందర్ రెడ్డి

వరంగల్ క్రైం ప్రభాతవార్త ఏప్రిల్ 22:




క్రికెట్ బెట్టింగులకు పాల్పడుతున్న ఇద్దరు బుక్కీలను అరెస్ట్ చేసినట్లు టాస్క్ ఫోర్స్ ఏసిపి ఎం.జితేందర్ రెడ్డి తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తూ నగరంలోని సుబేధారి పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండ్ల సింగారం క్రికెట్ బెట్టింగులకు పాల్పడుతున్న వేల్పుల లక్ష్మణ్ (30) కన్నబోయిన స్వామి (28) లను అదుపులోకి తీసుకుని నిందితుల నుండి 60100 నగదు రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఒక వ్యక్తిగతమైన ఆప్ ను ఉపయోగిస్తూ బెట్టింగులు నిర్వహిస్తున్నారని ముందస్తు సమాచారంతో దాడి చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు. ప్రభుత్వ నిషేధిత కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని ఇలాంటి ఆన్లైన్ గేములు ఆడి డబ్బులు కోల్పోవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాస రావు, వి.లవన్ కుమార్, ఎండి. నిషార్ పాషా, బి.శరత్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### 25న జరిగే ప్రతినిధుల సభను సక్సెస్ చేయాలి

ములుగు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :

ఈ నెల 25న ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్‌లో జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ ఆధ్వర్యంలో జరిగే బిఆర్ఎస్ ప్రతినిధుల సభకు ప్రతి ఒక్కరు తరలి రావాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు. ములుగు మండలంలోని మల్లంపల్లి, మహ్మద్ గౌస్ పల్లె గ్రామాలలో శుక్రవారం సన్నాహక సమావేశం రెండు గ్రామాలకు నాయకులతో కలిసి సమాశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల నుండి ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద కుమార స్వామి, ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, నాయకులు జన్నారపు శ్రీను, యువరాజు, వార్డు సభ్యులు నరహరి, రమేష్, శంకర్, చిట్టిరెడ్డి మల్లా రెడ్డి, మొర్రి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎరుకల నాంచారమ్మ జాతర వాల్ పోస్టర్

### ఆవిష్కరించిన గిరిజనశాఖ మంత్రి సత్యవతి రాథోడ్



ములుగు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :

తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకిని రాజు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో మంత్రి క్యాంప్ కార్యాలయంలో స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ చేతుల మీదుగా శుక్రవారం ఎరుకల నాంచారమ్మ జాతర వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. మే 5వ తేదీన ములుగు జిల్లా రామంజపురం గ్రామంలో జరగబోయే 800 సంవత్సరాల క్రితం కాకతీయ రాజులు నిర్మించిన ఎరుకల నాంచారమ్మ గిరిజన జాతరకు మంత్రికి కమిటీ సభ్యులు ఆహ్వానించారు. నాంచారమ్మ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యం కోసం రోడ్డును ఏర్పాటు చేయాలని, మంచినీటి సౌకర్యం, భోజన వసతి కల్పించాలని కోరారు. స్పందించిన మంత్రి వెంటనే ములుగు జిల్లా కలెక్టర్‌కు ఫోన్‌లో జాతర సందర్భంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ రామచందర్ నాయక్, జీసిసి చైర్మన్ వాల్యా నాయక్, ప్రొఫెసర్ రమణ నాయక్, తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కేతిరి రాజశేఖర్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు సమ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మానుపాటి రమేష్, జిల్లా నాయకులు లోకిని రవీందర్, హనుమకొండ జిల్లా యూత్ అధ్యక్షులు బిజిలి ప్రశాంత్, స్టేట్‌ఆర్గనైజింగ్ సెక్రటరీ లోకిని పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

### ట్రాలీ ఆటో ఢీకొని మహిళా మృతి

నర్సంపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



పట్టణంలోని నెక్కొండ రోడ్డు బిలీవర్స్ చర్చి వద్ద ట్రాలీ ఆటో హోండా యాక్టీవా బండిని ఢీకొట్టడంతో ఓ మహిళా మృతిచెందిన సంఘటన శనివారం మధ్యాహ్నం చేసుకుంది. గూడూరు మండలంలోని ఏపూరు గ్రామానికి చెందిన వాంకుడోతు అచ్చి(42) యాక్టీవా బండిపై నర్సంపేట నుండి గూడూరు పోతుండగా చెన్నారావుపేట నుండి నర్సంపేట వైపు వస్తున్న ఆటో ట్రాలీ ఢీకొట్టడంతో అచ్చి అక్కడికి అక్కడే మృతిచెందింది. ఇట్టి విషయం స్థానికులు వివరాలను ఆరాతీశారు స్థానిక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆపదలో అండగా ఇఎన్ఆర్ బ్లెడ్ డోనర్స్

### రూ. 84 వేల ఆర్థిక సహాయం అందజేత

### పలువురి ప్రసంశలు



ఏటూర్‌నాగారం,ఏప్రిల్ 22, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఆకులవారిఘన్‌పూర్‌కు చెందిన బొగ్గుల రామకృష్ణ చెట్టుపై నుండి పడి తీవ్ర గాయాలు కాగా, మెరుగైన వైద్యం కోసం వరంగల్‌కు తరలించారు. ఆర్థికంగా తన కుటుంబ పరిస్థితి బాగోలేక కుటుంబ సభ్యులు ఏటూర్‌నాగారం బ్లెడ్ డోనర్స్‌కు విషయం తెలిపి ఆదుకోవాలని అభ్యర్థించగా వెంటనే స్పందించిన ఏటూర్‌నాగారం బ్లెడ్ డోనర్స్ ఇట్టి విషయాన్ని వాట్సప్ గ్రూప్‌ల ద్వారా తెలియజేయడంతో పలువురు దాతలు స్పందించి రూ. 84 వేలు ఆర్థిక సహాయం చేయగా, ఇట్టి నగదును శనివారం రామకృష్ణ తండ్రి బొగ్గుల నర్సయ్యకు అందజేశారు. దీంతో రామకృష్ణ తండ్రి తన కుమారుడికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. దీంతో పలువురు ఏటూర్‌నాగారం బ్లెడ్ డోనర్స్ గ్రూప్ సభ్యులను ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో ఏటూర్‌నాగారం బ్లెడ్ డోనర్స్ సయ్యద్ వాహిద్, ఎ ర్రమనేని సతీష్, యంపల్లి నరేష్, గండుపల్లి సురేష్, ఎండి ఖయూమ్, ,ఎస్‌కె. షాబీర్,బండపల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఎవరు అధైర్యపడొద్దు

దుగ్గొండి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

రైతులు ఎవరు అధైర్యపడొద్దని సొసైటి చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో శనివారం గత సంవత్సరం అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు పంటల నష్టపరిహారం చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 600మంది రైతులకు 48లక్షల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎకరానికి రూ. 10వేల చొప్పున అందిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అండగా నిలుస్తున్నారన్నారు. ప్రతి రైతుకు నష్టపరిహారం అందేవిధంగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోడెం విద్యాసాగర్, ఎంపిటిసి మాలోతు చంద్రునాయక్, ఏవో దయాకర్, ఏఈవో రాజేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు దొనపాటి జనార్దన్‌రెడ్డి, వార్డు మెంబర్ దొనపాటి ఈశ్వర్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ తోటకూరి శ్రీనివాస్, మండల నాయకులు, తోటకూరి రాజు, బీరం ప్రభాకర్‌రెడ్డి, మచ్చిక కిరణ్, తదితరులు పాల్గొన్నారు.




## డిప్లోమా కోర్సులకు ధరఖాస్తు చేసుకోవాలి

భూపాలపల్లిరూరల్, ఏప్రిల్22, ప్రభాతవార్త

హైదరాబాద్‌లోని శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లోమా కోర్సుల్లో ప్రవేశం కోసం జిల్లాలోని అనాథ, పాక్షిక అనాథ, నిరుపేద బాలికల నుండి ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఇంచార్జ్ సంక్షేమాధికారి టి శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తు చివరి తేది మే 9 కాగా వచ్చే విధ్యా సంవత్సరంకు గాను 10వ తరగతి పూర్తి చేసి తల్లిదండ్రులను కోల్పోయిన బాలికలు, నిరుపేద బాలికలకు ఎటువంటి ఈర్హత పరీక్ష లేకుండా నేరుగా పాలిటెక్నిక్ డిప్లోమా కోర్సులో ప్రవేశం కల్పించటం జరుగుతుందన్నారు. సివిల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, కంప్యూటర్ ఇంజనీరింగ్ కోర్సులకు ధరఖాస్తులను స్వీకరించటం జరుగుతుందన్నారు. వివరాలకు 9848416376, 7981803272 నెంబర్‌లను సంప్రదించాలని కోరారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

టేకుమట్ల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



టేకుమట్ల మండల కేంద్రంలో పాటు అన్ని గ్రామాలలో రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదురులు మసీదులలో యుద్దాలలో ముస్లీం మత పెద్దల ఆధ్వర్యంలో ఖురాన్ పట్టణం చేశారు. ఈ సందర్భంగా ముస్లీం సోదరులు నూతన వస్త్రాలు ధరించి ఒకరినోకరు అలాయి భళాయి చేసుకున్నారు. ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో నిష్టగా ఉనవాస దీక్షలు ఉంటారు. అల్లా అను గ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఎల్లవేళలా ఉండాలని ముస్లిం మత పెద్దలు ప్రబోధించారు. ఈ కార్యక్రమంలో ఎండి సర్వర్, ఎండి నాజర్, ఎండి కాజా మొయినుద్దీన్, డి రహీం రబీ కాజా మొయినుద్దీన్, డి రహీం, రబీ రబ్బాను రంజాన్ గని, ఎండి అన్వర్ తదితరులు పాల్గోన్నారు.

## కోటి రూపాయలతో షాధీఖాన నిర్మాణం

భూపాలపల్లి, ఎప్రిల్22, ప్రభాతవార్త

మస్లీం కుటుంబాల కోసం కోటి రూపాయలతో షాదీఖాన మంజూరు చేయటం జరుగుతుందని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి ప్రకటించారు. రంజాన్ పండుగ పర్వదినం సందర్భంగా బాంబులగడ్డలోని ఈద్గాలో రంజాన్ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈద్గాకు వచ్చిన ఎంఎల్ఎకు ముస్లీం సోదరులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ముస్లీం కుటుంబాలు పెళ్లీలు జరుపుకునేందుకు ఎకరం స్థలంలో కోటి రూపాయల స్థలంలో షాదీఖాన మంజూరు చేయటం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లీం కుటుంబల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేయటం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, నాయకులు ఎండి ఖరీం తదితరులు పాల్గోన్నారు.



# బొగ్గుల వాగు ఆయకట్టు రైతుల వ్యధలు వర్ణణాతీథం

-సాగునీటి కోసం రైతుల గలాట

-సమాచారం ఇవ్వకుండా

ఇష్టానుసారంగా నీరు విడుదల

-ఇరిగేషన్ అధికారుల తీరుపై

రైతుల ఆగ్రహం

మల్హార్‌రావు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



బొగ్గులవాగు ఆయకట్టు కింద యాసంగి వరి సాగు చేస్తున్న రైతుల వ్యధలు రోజు రోజుకు వర్ణణాతీతంగా మారాయి. రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇరిగేషన్ అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆయకట్టు రైతులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాగునీటికై రైతులు గలాట పెట్టుకుంటూ పంట పొలాలు ఎండిపోకుండా కాపాడుకునేందుకు ఒకరిపై ఒకరూ కయ్యానికి కాలు దువ్వుతున్నారు. ఆయకట్టు కింద సుమారు వెయ్యి ఎకరాల్లో వరి సాగు చేశారు. వెయ్యి ఎకరాల వరి పంటకు నీరు సరఫరా కావడం లేదని తమ పంట పొలాలు పూర్తిగా ఎండిపోయి పెట్టిన పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలను ఇరిగేషన్ ఏఈ, డిఈలకు విన్నవించినా పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. సాగునీరు విడుదల అయ్యే కాల్వలో మట్టి, పిచ్చి మొక్కలు పెరిగి నీరు వృధాగా పోతుందని, కాల్వలో పెరిగిన పిచ్చి మొక్కలు, పేరుకుపోయిన మట్టిని తొలగించి సాగునీరు సక్రమంగా సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. తమ పంట పొలాలు ఇప్పటికే వేసవి తాపానికి నీరు అందక ఎండి పోయాయని, ఇప్పటికైనా అధికారులు స్పందించి బొగ్గుల వాగు ఆయకట్టు కింద ఉన్న రైతులకు సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని శభాష్‌నగర్, రుద్రారం, ఎడ్లపల్లి గ్రామాల్లోని రైతులు వేడుకుంటున్నారు.

## ప్రతి ఒక్కరి జీవితాల్లో అల్లా అండగా ఉండాలి

-బిఆర్ఎస్ రాష్ట యుజవన నాయకులు జక్కు రాకేష్

కాటారం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరి జీవితాల్లో అల్లా అండగా ఉండాలని బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్ అన్నారు. శనివారం పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లీం సోదరులతో రంజాన్ వేడుకల్లో పాల్గొని అలైబలై తీసుకొని వారికి రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా రాకేష్ మాట్లాడుతూ..ఈద్-ఉల్-ఫితర్ ప్రతి ఒక్కరి జీవితాలలో ఆనందం ఉంచి, ఈపవిత్రమైన రోజున అల్లా ఆరోగ్యం, ఆనందం అందించి, మతసామరస్యాన్ని పెంపొందించాలని వేడుకున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, బిఆర్ఎస్ నాయకులు, ముస్లీం మత పెద్దలు, ముస్లీం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మృతునికి కుటుంబానికి జక్కు పరామర్శ

కాటారం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లికి చెందిన కుమ్మరి ఎర్రయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్ పరామర్శించారు. శనివారం ఎర్రయ్య దశదిన కర్మను కుటుంబ సభ్యులు నిర్వహించగా చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈపరామర్శలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, చీమల వంశీ తదితరులు ఉన్నారు.

## ముస్లీం సోదరులకు దుస్తుల పంపిణీ

చిట్యాల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం మండలంలోని అందుకుతండా సర్పంచ్ సిద్ధంకి భాస్కర్ ముస్లీం సోదరులకు దుస్తులు పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను సమాన దృష్టితో చూస్తుందని తెలిపారు. ఈసందర్భంగా ముస్లీం సోదరులకు సర్పంచ్ భాస్కర్, గ్రామ పంచాయతీ పాలక మండలి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రాజేందర్, మోహన్, ఎంపిటీసీ సుజాత-రాజు, గ్రామస్థులు నందు నాయక్, హలీం, చాంద్ పాషా, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## అంతియ యాత్రలో పాల్గొన్న శ్రీనుబాబు

మహాముత్తారం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని స్థంభంపల్లి(పిపి) గ్రామంలో చంద్రగిరి బొందయ్య మృతి చెందగ పార్థీవ దేహనికి ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి అనంతరం అంతిమ యాత్రలో పాల్గొని పాడె మోశారు. వారితో పాటు సర్పంచ్ జాడీ రాజయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ట్రాక్టర్ బోల్తా : ఏడుగురు కూలీలకు గాయాలు



చిట్యాల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

మండలంలోని బావవుసింగ్‌పల్లి, ముచ్నిపర్తి గ్రామాల మధ్య ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తాపడింది. ఈసంఘటనలో ఏడుగురు కూలీలకు గాయాలైనట్లు గ్రామస్థులు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా నేరేడుపల్లి గ్రామానికి చెందిన 30మంది కూలీలు మిర్చి పంట ఏరడానికి బావుసింగ్ పల్లికి వచ్చినట్లు గ్రామస్థులు తెలిపారు. తిరుగు ప్రయాణంలో ముచ్నిపర్తి గ్రామ మూలమలుపు వద్ద ట్రాక్టర్‌అ దుపు తప్పి ప్రమాదం జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈసంఘటనలో డ్రైవర్‌తో పాటు మరో ఆరుగురు కూలీలకు గాయాలైనట్లు చెప్పారు. 108వాహనంలో చిట్యాల మండలకేంద్రంలోని సివిల్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# క్రమశిక్షణ, సహోదరత్వానికి ప్రతీక రంజాన్

- ముస్లిం సోదరులకు రంజాన్

శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చల్లా

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలకు పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పరకాల పట్టణంలోని ఈద్గాలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనల్లో సామరస్యం ఆనందం వెల్లివిరియాలని ఆ భగవంతుణ్ని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. రంజాన్ పర్వదినాన్ని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని అన్ని మతాలకు సమాన గౌరవం ఇస్తూ మత సామరస్యం కొరకు అహర్నిషలు కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన ముస్లింల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని గుర్తు చేసుకున్నారు. రంజాన్, క్రిస్మస్, బతుకమ్మ, పండుగల సందర్భంగా అధికారికంగా కానుకలు అందజేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రాంగణ నియామకాల్లో 45మంది ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :



హైదరాబాద్‌లోని ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ పాల్టెక్ కాకతీయ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజ్ (కో ఎడ్యుకేషన్)లో నిర్వహించిన ప్రాంగణ నియామకాల కంప్యూటర్ బేస్డ్, వ్రాతపూర్వక ప్రాథమిక పరీక్షల్లో 112మంది ఇంజనీరింగ్ చివరి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారిలోనుంచి 45మంది విద్యార్థులు చివరి రౌండ్‌పరీక్షకు అర్హత సాధించినట్లు, వీరికి కోడింగ్, విషయ పరిజ్ఞానంపై పరీక్ష నిర్వహించి ఎంపిక ప్రక్రియ చేపడుతామని నిర్వాహకులు అగ్ని జొన్నలగడ్డ, కార్తిక్ కస్తూరి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల నుంచి డాక్టర్ వి.మహేందర్, వేణుగోపాల్‌రెడ్డితోపాటు ఒప్పంద అధ్యాపకులు ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్లు డాక్టర్ రమణబాబు, లక్ష్మణ్‌నాయక్, శ్రీలత, వాణి, రాజేశ్వరి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



హన్మకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎనుగుల రాకేష్‌రెడ్డి చలివేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండలు మండిపోతున్న వేళ బాటసారులకు ఉపయోగకరంగా ఉండటం కోసం ఈ చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. హన్మకొండ లాంటి నగరాల్లో వివిధ ప్రాంతాల నుండి ప్రజలు రకరకాల పనుల కోసమై నగరంలో పర్యటిస్తూ ఉంటారని అలాంటి ప్రజలకు ఉపయోగ పడాలని ఆకాంక్షించారు. ఎండలు మండిపోతుండటం రాబోయేది మే నెల కాబట్టి బాటసారుల దాహార్తిని తీర్చుకోవడం కోసం వీలుగా ఉండటం కోసం ఈ చలివేంద్రాలు ఉపయోగపడుతాయని అన్నారు. పేద మధ్య తరగతి ప్రజలు దుకాణాల్లో నీళ్ల కొనుక్కొని తాగే స్తోమత ఉండకపోవడం వల్ల అలాగే వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంది. కాబట్టి ఇలా చాలా మంది స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. యువత కూడా ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలని తమకు తోచిన విధంగా నీళ్లను ప్రజలకు అందించే కార్యక్రమం చేయాలని కోరారు. ఎవరైనా ఔత్సాహిక యువజన సంఘాల యువకులు, చలివేంద్రాలు ఏర్పాటు చేసి నిర్వహించడానికి సిద్ధంగా ఉంటే తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవినాయక్, 51వ డివిజన్ అధ్యక్షులు వాసుదేవరెడ్డి, శ్రీనిధి పాఠశాలల కరస్పాండెంట్ నితిన్, రాజేందర్‌రెడ్డి, అనిల్, వెంకటేష్, పద్మజ, ఓంకార్, శివకుమార్, అశోక్, తిరుపతిరెడ్డి, రేవంత్, అఖిల్‌లు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన నాగుర్ల

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



రంజాన్ పర్వదినం సందర్భంగా గూడెప్పాడుకు చెందిన ఎండి బాబుమియా రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు రుణవిమోచన కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు తన స్వగృహానికి పిలిచి ఆతిథ్యం ఇచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు వారి కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## వెంకటేష్ కుటుంబాన్ని ఆదుకోవాలి

పర్వతగిరి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా కార్యదర్శి అబ్బుదాసి అశోక్ పాల్గొని మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో టేకులపల్లి మండలంలోని ముత్యాల పాడు గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ భుక్య వెంకటేష్ గత నాలుగు రోజుల క్రితం ఎంపిడివో సర్పంచ్ ప్రజాప్రతినిధుల తీవ్ర ఒత్తిడితో రైతు వేదికకు కరెంటు రాలేదని స్థంబం ఎక్కించి క్రిందపడి తీవ్ర గాయాలపాలై గత నాలుగు రోజులుగా ఉస్మానియా ఆసుపత్రిలో మూడు రోజుల క్రితం తన రెండు కాళ్లు ఇన్‌ఫెక్షన్ అయ్యాయని తొలగించారు. అయినా కూడా శనివారం తెల్లవారు జామున కోల్పోవడం జరిగింది. గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ భూక్య వెంకటేష్‌కి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే 20లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలని సంబంధిత అధికారులైన ఎంపిడివో పంచాయతీ కార్యదర్శి సర్పంచ్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తన కుటుంబానికి రెండు ఎకరాల భూమిని ఇవ్వాలని ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని తన నాలుగు సంవత్సరాలు చిన్న పిల్లలైనా ఇద్దరు పిల్లలకు తన కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నకరకంటి రామచందర్, మండల నాయకులు, మహేందర్, మంజుల, వెంకన్న, కొమురమ్మ, వెంకటసాయిలు, ఎల్లయ్య, సుగుణమ్మ, దొమ్మటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

-ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి

-రూ.40లక్షల వ్యయంతో నిర్మించనున్న

రెండు సబ్ సెంటర్‌లకు శంకుస్థాపన

చిట్యాల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం ప్రజారోగ్యంతో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, వైద్య సేవలను అందిస్తుందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. మండలంలోని ఒడితల, చిట్యాల మండలకేంద్రంలో వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం ద్వారా మంజూరైన రూ.40లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న రెండు సబ్ సెంటర్‌లను ఎమ్మెల్యే శనివారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య సేవలను విస్తృత పరిచి కార్పోరేట్ స్థాయిలో వైద్య సేవలను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. గర్భిణీ నుండి మొదలుకొని ప్రసవం వరకు ప్రభుత్వం మాతా శిశు సంరక్షణ కోసం అనేక చర్యలు చేపట్టి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకు వచ్చిందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు పెరిగాయని గుర్తు చేశారు. ప్రభుత్వ వైద్య సేవలను మరింత విస్తృత పరిచేందుకు సబ్ సెంటర్‌లను మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి దావు వినోద, జడ్పీటీసీ గొర్రె సాగర్, పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, సర్పంచ్ పూర్ణచందర్ రావు, ఎంపిటీసీ కట్కూరి పద్మ-నరేందర్, సర్పంచ్‌లు పుట్టపాక మహేందర్, వైద్యురాలు మౌనిక, ఎంపిటీసీల ఫోరం మండల అధ్యక్షుడు జంబుల తిరుపతి, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

పర్వతగిరి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



ఉరివేసుకొని ఓ వ్యక్తి ఆత్మ హత్య చేసుకున్న సంఘటన పర్వతగిరి మండలంలోని వడ్లకొండ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన నేలం సాయిలు(51) శనివారం ఉదయం సమయంలో కొప్పెల్లి దేవేందర్‌రావు మామిడితోటలో చెట్టుకు ఉరివేసుకొని మృతిచెందారు. నాలం సాయిలు ఇద్దరు భార్యలు ఇద్దరు కూడా మృతిచెందారు. ఇద్దరి భార్యలకు చెరొక కొడుకు వారు కూడా వారి అమ్మవారి ఇంట్లోనే ఉంటున్నారు. ఇతను ఒంటరిగా గ్రామంలో జీవిస్తూ తన తల్లితో కలిసి ఉంటున్నాడు. ఈక్రమంలో అతను బాగ తాగుడుకు బానిసైనాడు. ఇదే క్రమంలో ఇతనికి పక్షవాతంతో అనారోగ్య కారణాల వల్ల కొన్ని రోజులు ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నాడు. ఈ క్రమంలో ఇతన్ని చూసుకునే వారు లేక ఒంటరితనంతో బాధపడుతూ చెట్టుకు ఉరివేసుకొని మృతిచెందినట్లు తన తల్లి నాలం కౌసల్య ఫిర్యాదు మేరకు పర్వతగిరి ఎస్ఐ దేవేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అల్లా అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

-శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు

-రంజాన్ వేడుకల్లో పాల్గొన్న శ్రీనుబాబు

కాటారం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ముస్లిం సోదరులు ఈద్గాలు, మజీద్‌ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కాటారం మండలకేంద్రంలోని గారేపల్లి, ఇబ్రహీంపల్లి ఈద్గాల వద్ద రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు రంజాన్ వేడుకల్లో పాలుపంచుకున్నారు. అల్లా అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు ప్రకటించారు. ఈసందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య, మండల కో-ఆప్షన్ సభ్యుడు అజీజ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, మండల మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరి-రమేష్, రాష్ట్ర కార్యదర్శి ఆంగోతు సుగుణ, పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో రంజాన్ పర్వదిన వేడుకలు

**నర్సంపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

ముస్లింలకు అత్యంత పవిత్రమైన పండుగ రంజాన్‌ను పురస్కరించుకొని నర్సంపేట పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం మతస్తులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు. ఎంతో భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు ముగించుకొని నేడు రంజాన్ జరుపుకుంటున్న నర్సంపేట నియోజకవర్గ ముస్లిం కుటుంబ సభ్యులందరికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యాక్రమంలో నర్సంపేట పట్టణ ప్రముఖులు, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, టౌన్ క్లస్టర్స్, నర్సంపేట మున్సిపల్ కౌన్సిలర్స్, కోఆప్షన్ మెంబర్స్, ఇతర ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



**చెన్నారావుపేటలో..**

రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. 41 రోజుల పాటు కొనసాగిన ఉపవాస దీక్షలు శుక్రవారం సాయంత్రం నెల వంక కనిపించడంతో ముగిసాయి. ఈ మేరకు శనివారం ఉదయం స్థానిక మజీద్‌లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు ఈద్ ముబారక్ అంటూ ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మజీదే మహ్మదీయ కమిటి అధ్యక్షులు ఎండి. అయూం, సదర్‌షేక్ యాకుబ్‌పాషా, జాని, బషీర్, వలీ, ఖరీం, హైదర్, హిమామ్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో..**

పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాల్లో ముస్లింలు ఘనంగా పండుగను నిర్వహించుకున్నారు. ఒకరికొకరు అలాయ్‌బలాయ్ తీసుకోవడంతో పాటు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేపట్టారు. ముస్లిం మత గురువు మౌల్‌సాబ్‌లు, మత పెద్దలు తదితరులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ పార్టీల నాయకులు రాజకీయాలకు అతీతంగా రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. మొత్తానికి ప్రశాంతంగా, ఘనంగా రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు జరుపుకున్నారు.

# విద్యార్థులు కష్టపడి ఇష్టంతో ఉత్తమ ఫలితాలు

**లక్ష విలువగల డెస్కులు, జిరాక్స్ మిషన్ అందజేత**

**దుగ్గొండి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని బెస్ట్ రన్నర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట హైస్కూల్‌లో విద్యార్థులకు హైదరాబాద్ బెస్ట్ రన్నర్ స్వచ్ఛంద సంస్థ కమ్యూనిటీ ఎడ్యూకేషన్ సర్వీస్ ఆధ్వర్యంలో 16 డెస్క్‌లు ఒక టేబుల్ జిరాక్స్ స్కానర్ లక్ష రూపాయలు విలువ చేసే వస్తువులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య, మధ్యాహ్న భోజనం, రవాణా సౌకర్యం, పాఠ్యపుస్తకాలు, ఉపకార వేతనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునే బాధ్యత మనందరిపైన ఉందన్నారు. దానం చేసే గుణం ప్రతి ఒక్కరికి ఉండాలన్నారు. విద్యార్థులు అనుకున్న గమ్యం నెరవేరాలంటే నిరంతరం కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి మరొకరికి దానం చేసే లాగా ఎదగాలన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకొని విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం సంస్థ ప్రతినిధులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ



కార్యక్రమంలో సర్పంచ్ మోడెం విద్యాసాగర్, ప్రధానోపాధ్యాయుడు పెంచాల స్వామి, పాఠశాల చైర్మన్ శివాజీ, ఎంపిటిసి మాలోతు చంద్రునాయక్, సంస్థ ప్రతినిధులు రమేష్, శ్రీనాథ్, ఉపాధ్యాయులు, వాణి, రాజు, మంజు, సుప్రియ, రాజు, ఐలయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**నర్సంపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని ఎంతో మంది నిరుపేద ప్రజలకు సీఎం రిలీఫ్‌ఫండ్ వరంలా మారిందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం పలు ఆసుపత్రిలో చికిత్స పొందిన నియోజకవర్గానికి చెందిన 8మంది లబ్దిదారులకు క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. దుగ్గొండి మండలం చలపర్తి గ్రామానికి చెందిన మొలంగూరి స్వాతికి రూ.లక్ష, నెక్కొండ



మండలం నెక్కొండ తండాకు చెందిన బానోతు లక్ష్మీకి రూ.లక్ష, ఖానాపురం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన తోట భిక్షపతి ఒక లక్ష, నర్సంపేట మండలం ఆకులతండా గ్రామానికి చెందిన దారావత్ సైదులుకు రూ.ఒకలక్ష యాభైవేలు, చెన్నారావుపేట మండలం మాలోతుతండా ఎల్లాయిగూడెం గ్రామానికి చెందిన బానోతు సాలికి లక్ష, నర్సంపేట మున్సిపాలిటికి చెందిన తంగెళ్లపల్లి శంకరావారికి రూ.లక్ష, గన్మోజు రవికి ఒక లక్ష, మార్త హైమావతికి 1లక్ష50వేలు మొత్తంగా రూ. 9లక్షల విలువ చేసే సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్, ఆయా మండల గ్రామ పార్టీ అధ్యక్షులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ బాధ్యులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 24 నుండి ఎస్‌బిఎం గ్రామీణ శిక్షణ

**చెన్నారావుపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ శిక్షణ కార్యక్రమం ఈ నెల 24 నుండి నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో భారతి తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఈ నెల 24న తొలి రోజు శిక్షణ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రెండో రోజు 25న సమీప ఖాదర్‌పేట గ్రామంలో క్షేత్రస్థాయిలో శిక్షణ అలాగే 25న ముగింపు సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో ఉంటుందన్నారు. మండలంలోని గ్రామ సర్పంచ్‌లు పంచాయతీ కార్యదర్శులు వీవోఏలు ఫీల్డ్ అసిస్టెంట్లకు శిక్షణ ఉంటుందన్నారు. ఇందుకు మూడు రోజుల పాటు వారంతా ఉదయం నుండి సాయంత్రం వరకు శిక్షణ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. అలాగే కార్యక్రమం ముగింపు రోజున వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## కొట్టుకున్న కేసులో ఇరువురిపై కేసు నమోదు

**చెన్నారావుపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

కొట్టుకున్న కేసులో ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని సూరిపల్లి గ్రామ శివారులో నెక్కొండ మండలం చిన్నకొర్పోలు గ్రామానికి చెందిన పులి రంజిత్ బొడ్డుపెల్లి యాకయ్యల మధ్య గెట్టు వివాదం నెలకొందన్నారు. గత కొంత కాలంగా నెలకొన్న వివాదం పరసర్పదం దాడికి దారి తీసిందన్నారు. గత మూడు రోజుల క్రితం ఇరువురు కొట్టుకోవడం జరిగిందన్నారు. ఈ ఘటనలో ఇరువురికి గాయాలయ్యాయన్నారు. వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.




## రేషన్ డీలర్ల గౌరవ వేతనం సాధన సభకు తరళిరండి

**- జిల్లా అధ్యక్షురాలు దారావత్ మోహన్‌నాయక్**



**నర్సంపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

రేషన్ డీలర్ల గౌరవ వేతన సాధన సభకు తరళిరావాలని జిల్లా అధ్యక్షులు దారావత్ మోహన్‌నాయక్ అన్నారు. శనివారం రేషన్ డీలర్ల నర్సంపేట మండల అధ్యక్షులు అనంతల రాజకల రామనారాయణ ఆధ్వర్యంలో నగర పంచాయతీ ఆవరణంలో జరిగిన మండల రేషన్ డీలర్ల సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు దారావత్ మోహన్‌నాయక్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దీర్ఘకాలికంగా రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారంలో దాటవేత దోరణి అవలంభిస్తూ, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న కమీషన్‌ను కూడా ఇవ్వకుండా రేషన్ డీలర్లపై సవతితల్లి ప్రేమను చూపిస్తుండడాన్ని నిరసిస్తూ నామమాత్రపు కమీషన్ల స్థానంలో గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ ఏస్తూ రాష్ట్ర రేషన్ డీలర్ల జెఏసీ జూన్ నుండి నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన క్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా రేషన్ డీలర్ల సమాయత్తం చెయ్యడానికి ఈ నెల 25న హన్మకొండలో గౌరవ వేతనం సాధన సభ నిర్వహిస్తున్నందున జిల్లా రేషన్ డీలర్లు కుటుంబ సభ్యులతో సహ హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకి రాష్ట్ర జెఏసీ ప్రతినిధులు హాజరవుతున్నట్లుగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## విజ్‌డమ్ పాఠశాలలో ప్రపంచధరిత్రి దినోత్సవం



**నర్సంపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

పట్టణంలోని విజ్‌డమ్ పాఠశాల హాస్టల్‌లో స్వయం కృషి సోషల్ వర్క్ ఆర్గనైజేషన్, ప్రతిభ స్వచ్ఛందం సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ దరిత్రి దినోత్సవం ఏప్రిల్ 22 సందర్భంగా బాలలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న జిల్లా వినియోగదారుల మండలి సమాచార కేంద్రం కార్యదర్శి ఈగ సత్యనారాయణ బాలలను ఉద్దేశించి మాట్లాడుతూ గతి తప్పుతున్న దరిత్రిని కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపైన ఉందని అందు కొరకు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నీటి కాలుష్యం, వాయుకాలుష్యం, శబ్దకాలుష్యం నుండి దరిత్రిని కాపాడుకోవాలని తెలిపారు. ప్రతిభ సంస్థ సెక్రటరి జిల్లా వినియోగదారుల మండలి సమాచార కేంద్రం అధ్యక్షులు గిరగాని సుదర్శన్‌గౌడ్ మాట్లాడుతూ ప్రపంచ 53వ ధరిత్రి దినోత్సవం ఈ రోజు అని 1970 సంవత్సరం నుండి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఇన్వెస్ట్ ఇన్ అవర్ ప్లానెట్ ఈ సంవత్సరం ఇతి వృత్తం అని కావున ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సుస్థిరమైన భవిష్యత్తు స్వచ్ఛమైన వాతావరణం కొరకు పర్యావరణ పరిరక్షణ కొకు పాడుపడాలని కోరారు. స్వయం కృషి సంస్థ సెక్రటరి బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ భూమిని దరిత్రిని కాపాడుకుంటేనే మనుగడ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విజ్‌డమ్ పాఠశాల డైరెక్టర్ సయ్యద్ జావిద్, హాస్టల్ వార్డెన్ సుమన్, హాస్టల్ బాలలుపాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలు జరిగితే కఠిన చర్యలు

**రబీ ధాన్యం కొనుగోలుపై అడిషనల్ కలెక్టర్ సమీక్షా**
**ఎఫ్‌సిఐ, రైస్ మిల్లర్లు సమన్వయంతో ఉండాలి**
**నిబంధనల మేరకు సిఎంఆర్ రైస్ డెలివరీ చేయాలి**
**ములుగు అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్**
**ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బంది పెట్టవద్దు**
**రైతు సమన్వయ సమితి జిల్లా కో ఆర్డినేటర్ పల్ల బుచ్చయ్య**



ములుగు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : నిబంధనల మేరకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన సిఎంఆర్ రైస్ డెలివరి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వై.వి గణేష్ అన్నారు. ములుగు జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పల్ల బుచ్చయ్య, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కాట్రగడ్డ సతీష్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి అరవింద్ కుమార్ రెడ్డితో కలిసి, మిల్లర్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలతో యాసంగి (రబీ) శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్ మాట్లాడుతూ రైస్ మిల్లులు పూర్తి సామర్థ్యం మేర నిర్వహించి, రైస్ ఉత్పత్తిలో వేగం పెంచి లక్ష్యం మేరకు సిఎంఆర్ రైస్ డెలివరీ చేయాలని, యాసంగి పంటకు సంబంధించిన పెండింగ్ లో ఉన్న సిఎంఆర్ రైస్ డెలివరీ దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. 2022-23 యాసంగి రైస్ డెలివరి సంబంధించిన రైస్ మిల్లులు పూర్తి సామర్ధ్యంతో నిర్వహించి ఎఫ్.సి.ఐ కు డెలివరి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎఫ్‌సిఐ వద్ద రైస్ మిల్లర్లకు ఎదురవుతున్న ఇబ్బందుల పరిష్కారానికి సమన్వయం కోసం వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేస్తామని, ఎఫ్‌సిఐ వద్ద డీటీ లను ఏర్పాటు చేసి సమన్వయం చేస్తామని అన్నారు. రైస్ మిల్లర్లు నిబంధనల మేరకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ రైస్ డెలివరి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఎఫ్‌సిఐ గోదాం వద్ద అధిక సమయం వాహనాలు వేచి ఉండకుండా త్వరితగతిన గోదాం స్పేస్ చూపించాలని హమాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రైతు బంధు సమితి జిల్లా కో ఆర్డినేటర్ పల్ల బుచ్చయ్య మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా ధాన్యం కొనుగోలు లేని విధంగా ఏర్పాటు చేసి రైతులు ఇబ్బందులు పడకుండా కేసిఆర్ చర్యలు తీసుకుంటున్నారు. ధాన్యం కొనుగోలులో రైస్ మిల్లర్లు, సివిల్ సప్లై అధికారులు, సహకారం సంఘం, జీసిసి వారు రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశం లో జిల్లా పౌర సరఫరాల జిల్లా అధికారి అరవింద్ కుమార్ రెడ్డి, డి.ఎం రాములు, జిసిసి డిఎం ప్రతాప్ రెడ్డి, డిపిఓ గౌస్ హైదర్, డిప్యూటి ఏపిడి శ్రీనివాస్, డిప్యూటి తహసీల్దార్లు, రైస్ మిల్లర్ల అసోసి యేషన్ జిల్లా అధ్యక్షుడు కాట్రగడ్డ సతీష్ కుమార్, రైస్ మిల్లర్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# కార్పోరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో బోధన

**•అర్హత కలిగిన ఉపాధ్యాయులచే బోధన •ప్రభుత్వ పాఠశాలల్లో ఒత్తిడి లేని చదువులు •ఉచిత పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం •ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని •జిల్లా క్వాలిటి విద్యా కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి**



వెంకటాపూర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో బోధన జరుగుతుందని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని అన్నారు. ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జడ్పీహెచ్ఎస్ పాఠశాల, పాలంపేట ప్రభుత్వ పాఠశాలలను క్వాలిటి విద్యా కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డితో కలిసి సందర్శించి పేరెంట్స్-టీచర్స్ సమావేశంలో పాల్గొని విద్యార్థులకు ప్రగతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌళిక సౌకర్యాలు కల్పించి వారికి ఉత్తమ బోధన చేయడంలో తెలంగాణ ప్రభుత్వం కీలకంగా పనిచేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పుస్తకాలు, స్కూల్ యూనిఫాం, మధ్యాహ్న భోజనం అందజేస్తారని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పింపించాలని ఆయన కోరారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులకు వారి మానసిక స్థాయిని ఎరిగి బోధన చేస్తూ ఉన్నత స్థాయికి తీసుకుపోతున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ మన ఊరు మన బడి ప్రోగ్రాంలో రూ.7 వేల కోట్లతో మొదటి దశలో స్కూళ్లలో వసతులు కల్పిస్తున్నారని వివరించారు. విద్యార్థుల భవిశ్యత్తు కోసం అటు విద్యార్థుల తల్లిదండ్రులు ఇటు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తమ పిల్లలకు మంచి భవిశ్యత్తులను ఇవ్వాలనే లక్ష్యంతో తల్లిదండ్రులు ఎంతో కష్టపడుతున్నారని తెలిపారు. జిల్లా క్వాలిటి కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ వెంకటాపూర్ పాఠశాలలో ఉపాధ్యాయులు ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్నారని, సుమారు 140 మంది విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. విద్యార్థులను తల్లిదండ్రులు రెగ్యులర్‌గా పాఠశాలకు పంపించాలని, వారు కూడా పాఠశాలకు వచ్చి తమ పిల్లలు ఎలా చదువుతున్నా ర్రో అడిగి తెలుసుకోవాలని ఆయన సూచించారు. ప్రైవేటు పాఠశాలలకు విద్యార్థులను పంపించి ఆర్థికంగా నష్టపోవద్దని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఆర్థికంగా ముందుకు పోవాలని ఆయన పేర్కొన్నారు. కాగా ఈ సమావేశానికి హాజరైన రిటైర్డు టీచర్ తంగళ్లపల్లి రాజయ్యను డీఈఓ శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో ఎంఈఓ సామల శ్రీనివాస్, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాష్టర్ జనగాం బాబురావు, ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ ప్రభాకర్, ఎస్ఎంసి కమిటీ సభ్యులు జర్పుల రమేష్, ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం, కోకిల శ్రీరంగం, వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఓడెల వేణుగోపాల్, నూనె ప్రవీణ, అడిచర్ల రాజయ్య, పోలు లావణ్య, కొంపల్లి జమున, సీఆర్పీ కుమార్ పాడియా, ఐఈఆర్పీలు గంగాధర్, సుకన్య, విద్యార్థినీ విద్యార్థులు, సుమారు 80 మంది విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.

# జవహర్‌నగర్‌లో ప్రగతి పత్రాల పంపిణీ



వెంకటాపూర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : మండలంలోని జవహర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయు ఒరుగంటి సునంద, ఉపాధ్యాయులు బొల్లికొండ శ్రీనివాస్‌లు ప్రగతి పత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ముగిసినందున వార్షిక పరీక్షలు మార్కులు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, ఫైనల్ రిజల్ట్ విద్యార్థులకు ప్రకటించినట్లు తెలిపారు. పరీక్షా ఫలితాల్లో ఉత్తమ గ్రేడు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. కాగా ఈ నెల 24 న పేరెంట్స్ టీచర్స్ సమావేశం ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నామని, ఈ మేరకు విద్యార్థుల తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రాలు పంపిణీ చేశారు. పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు విధిగా హాజరు కావాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ఉపాధ్యాయులకు డీఈఓ అభినందనల వెల్లువ



ములుగు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని, జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాస్ లు అభినందించారు. 2022-23 విద్యా సంవత్సరం పూర్తి కావడంతో గురువారం పేరెంట్స్, టీచర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సుమారు 80 మంది విద్యార్థుల తల్లిదండ్రులు హాజరుకావడం, 123 మంది విద్యార్థులకు సకాలంలో విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారులు పాఠశాలలో పనిచేస్తున్న 6గురు ఉపాధ్యాయులను అభినందించారు. మండలంలోనే అత్యధిక సంఖ్యలో విద్యార్థులను నమోదు చేసి వారికి ఉత్తమ విద్యాబోధన చేయడం అభినందనీయమని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో అత్యధిక సంఖ్యలో విద్యార్థులను పాఠశాలలో నమోదు చేయాలని వారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు, ప్రైమరీ ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం, ఉపాధ్యాయులు ఓడెల వేణుగోపాల్, నూనె ప్రవీణ, అడిచర్ల రాజయ్య, పోలు లావణ్య, కొంపల్లి జమున, ఐఈఆర్పీ టీచర్లు గంగాధర్, సుకన్య, సీఆర్పీ కుమార్ పాడియా తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు**

**రంజాన్ వేడుకలలో ఎంపీపీ**



ఏటూర్‌నాగారం,ఏప్రిల్ 22, ప్రభాతవార్త: మండల కేంద్రంలో ముస్లీంలు శనివారం అత్యంత భక్తి శ్రద్ధలతో రంజాన్ పర్వ దినాన్ని జరుపుకున్నారు. రంజాన్ పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని ఈద్గాలో ముస్లీంలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని స్నేహభావంతో శుభాకాంక్షలు తెలుపుకొని ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంకీత్ పాల్గొని మాట్లాడుతూ ముస్లీంలకు అత్యంత పవిత్రమైన మాసం రంజాన్ అని ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన మాసం అన్నారు. మనందరిలో సహోదర భావాన్ని పెంపొందిస్తూ సమానత్వాన్ని, సమైఖ్యత స్ఫూర్తి నింపాలని ఆకాంక్షిస్తూ ముస్లీం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లీం మత పెద్దలు, ముస్లీం సోరులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉపవాసదీక్షలు, దైవప్రార్థనలు శాంతిసామరస్యానికి వేదికలు

**-మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

**పాలకుర్తి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** ఉపవాస దీక్షలు దైవ ప్రార్థనలు శాంతి సామరస్యానికి సర్వమత సామరస్యానికి ప్రతీకలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా మండలకేంద్రంలోని ఈద్గాలో ముస్లింలతో కలిసి పవిత్ర ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు పవిత్ర రంజాన్ ప్రాముఖ్యతను వివరిస్తూనే బీజేపీ ప్రజల మధ్య మత చిచ్చులు పెట్టిరాజకీయ పబ్బం గడుపుకుంటున్నదని, బీజేపీ కుట్రలను సీఎం కేసీఆర్ తిప్పికొట్టి రాష్ట్రంలో సర్వమత సామరస్యాన్ని పెంపొందిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తు ప్రతి ఏటా రాష్ట్రంలోని ముస్లింలకు రంజాన్ కానుకలను పంపిణీ చేస్తూ పేదింటి ముస్లిం మహిళల వివాహం కోసం ప్రభుత్వం షాదీముబారక్ పథకం అందచేస్తున్నదన్నారు. మసీదులలో ప్రార్థనలు చేసి పదివేలమంది ఇమామ్‌లకు ప్రతినెలా



ఐదువేలు అందిస్తున్నదని, ఈ పథకం కింద ఇప్పటివరకు ఇమామ్ మౌజన్‌లకు ప్రభుత్వం 25కోట్ల రూపాయలు భృతి చెల్లించిందని మంత్రి తెలిపారు. తెలంగాణ వక్ఫ్‌బోర్డు సంస్థలో నిర్మాణాలు, మరమ్మతుల కోసం 53కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ఉర్దూ అకాడమి ఏర్పాటు చేయడమే కాకుండా ఉర్దూ అకాడమి నిర్వహణకు రూ.40కోట్లు కేటాయించినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మదార్, సర్పంచ్ వి.యాకాంతరావు, మండలపార్టీ అధ్యక్షుడు పి.నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

– ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు..: రంజాన్ పర్వదిన పండుగ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో ఈద్గాల మసీదుల వద్ద ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు అలింగనం చేసుకని అలాయి బలాయి తీసుకున్నారు. రంజాన్ పర్వదినం మనందరిలో సహోదర భావాన్ని పెంపొందిస్తు సమానత్వం, సమైక్యత స్ఫూరినతని నింపాలని ఆకాంక్షిస్తూ అల్లా అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటు రంజాన్‌మాస ఉపవాస దీక్షలను ముగించుకుని ఈద్ ఉల్ ఫీదర్ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి.మదార్, మండలపార్టీ అధ్యక్షుడు పి.నవీన్‌కుమార్, సర్పంచ్ వి.యాకాంతరావు, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి.సర్వర్‌ఖాన్, ముస్కు రాంబాబు, ముస్లిం సంఘాల నాయకులు ఎండి. వహీద్, ఎండి.నలీం, ఎండి.ఖాజా, నీర్, యాకూబ్, మతపెద్దలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నేటి బీసీల పోరుబాటను విజయవంతం చేయండి

**-బీసీ సంక్షేమసంఘం పట్టణ అధ్యక్షులు సిద్దం శివకుమార్**

**జనగామ టౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేసి బీసీ కులగణన వెంటనే చేపట్టాలని డిమాండ్‌చేస్తూ ఈనెల 23న నల్గొండ నుంచి నడిగడ్డ వరకు బీసీల పోరుబాటను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమసంఘం జనగామ పట్టణ అధ్యక్షుడు సిద్దం శివకుమార్ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. దేశంలో ప్రస్తుతం రాజ్యాంగానికి విరుద్ధంగా ఉన్న 50శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని, బీసీ కులగణన చేపట్టాలని, బీసీ కులగణన సాధనకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడానికి ఈనెల 23న నల్గొండలో ఎస్‌బీఆర్ గార్డెన్స్‌లో ఉదయం 10గంటల నుంచి నడిగడ్డ వరకు బీసీ పోరుబాట 33జిల్లాకేంద్రాలలో ఈ పోరుబాట సభలు ఉంటాయని తెలిపారు. ఈ సభలకు ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్,



బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ పాల్గొంటారని తెలిపారు. ఇటీవల దేశంలో పెద్దపులుల లెక్కల గణన చేపట్టారని, కానీ బీసీల లెక్కలు తీయడం లేదని, అందుకే బీసీ కులగణనకు మద్దతుగా అన్ని రాజకీయ పార్టీలను బీసీ కుల సంఘాలను, విద్యార్థి యువజన, మహిళ, ఉద్యోగ సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే ఇటీవల బీహార్, ఒడిస్సా, మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు సొంతంగా బీసీ కులగణన చేపడుతామని ప్రకటించారని, ఇదే తరహాలో తెలంగాణ రాష్ట్రంలో కూడా చేపట్టాలని అతి త్వరగా నిర్ణయం తీసుకోవాలని 23న ఆదివారం నల్గొండ నుంచి నడిగడ్డ వరకు జరిగే సమావేశాల్లో అఖిలపక్ష పార్టీలు, అన్ని కుల సంఘాలు, ఉద్యోగ, విద్యార్థి, యువజన, మహిళ సంఘాలు పాల్గొనాలని సిద్దం శివకుమార్ కోరారు.

# రైతులు మధ్య దళారుల చేతిలో మోసపోవద్దు

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

**జఫర్‌గఢ్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** రైతులు పండించిన పంటలు గిట్టుబాటు ధర రావాలంటే కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని విక్రయించాలని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. శనివారం మండలంలోని తీగారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కోటి ఎకరాల మాగాణికి సాగునీరు అందించాలని చెప్పిసాగు నీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తు మిషన్ కాకతీయ ద్వారా 46వేల చెరువులను పునరుద్దరించడం ద్వారా చెరువులు,



కుంటలలో 262 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుకోవడం జరిగిందన్నారు. రైతులు పండించిన వరిధాన్యాన్ని ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్దనుంచి నేరుగా సాధారణ రకం రూ.2040 మద్దతు ధర, అదేవిధంగా ఏగ్రేడ్ రకం రూ.2060 మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ఎవరు కూడా మధ్య దళారులకు గాని మిల్లర్లకు గాని బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకోవడం ద్వారా రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని రైతులకుసూచించారు. దళారుల చేతుల్లో రైతులు మోసపోవద్దని రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతుల వద్దనుంచి నేరుగా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బెబి శ్రీనివాస్, సర్పంచ్ జైపాల్‌రెడ్డి, ఎంపీటీసీ సంధ్య రాజేష్, ఉపసర్పంచ్ అనిల్, ఏపీఎం సురేందర్, సీసీ సహదేవ్ పాల్గొన్నారు.

# జనగామ జిల్లాలో భారీ వర్షం..

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ జిల్లాలో శనివారం సాయంత్రం కురిసిన భారీవర్షంతో వందలాది ఎకరాల్లో వరిపంటకు నష్టం వాటిల్లింది. వంద కిలోమీటర్ల వేగంతో వీచిన ఈదురు గాలులు వడగండ్ల వర్షం రైతుల ఆశలపై నీళ్లు చల్లింది. జనగామ, బచ్చన్నపేటతోపాటు ఆయా మండలాల పరిధిలో కురిసిన వడగండ్ల వర్షంతో వరి, మొక్కజొన్న పంటలతోపాటు మామిడి పంటలకు తీవ్ర నష్టం



వాటిల్లినట్లు సమాచారం. కాగా, జిల్లా వ్యాప్తంగా ఆవరించిన మబ్బులతో కోతలకు సిద్ధంగా ఉన్న పంటలపై రైతులు తీవ్ర ఆందోళనలు చెందుతున్నారు.

జనగామ వార్త

## ముస్లిం సోదరులకు రంజాన్‌శుభాకాంక్షలు తెలిపిన మంత్రి



**కొడకండ్ల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** మండలంలోని ఏడునూతుల గ్రామంలో రంజాన్ పవిత్ర పర్వదిన పండుగ సందర్భంగా ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి ముస్లిం సోదరులకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి దయాకర్‌రావు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి శాంతి, సమానత్వాన్ని ఈ పండుగ బోధిస్తుందని సమాజంలో ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ, స్థానిక సర్పంచ్ పద్మబ్రహ్మాచారి, కోఆప్షన్ సభ్యుడు నజీర్, సతీష్‌గడ్ తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ జిల్లాకేంద్రంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలు వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలోని సిద్దిపేట రోడ్డులోగల ఈద్గాలో షాబాజ్ కమిటీ జనగామ జిల్లా అధ్యక్షుడు ఎండి.షకీల్ ఆధ్వర్యంలో శనివారం రంజాన్ పండుగ సందర్భంగా ప్రత్యేక నమాజ్‌ల అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్ ఎదురుగా గల కబ్రస్తాన్‌లో ఉన్న ముస్లిం పెద్దల సమాధులపై పువ్వులు చల్లి ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు. ఈసందర్భంగా ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలకు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోకలలింగయ్య రంజాన్ శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ఎంతో నిష్ఠతో ఉపవాస దీక్షలు చేశారని, అలాగే ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసి అందరిపై అల్లా కృప ఉండాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. ఈద్గా వద్ద ఏసీపీ దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఐ ఎలబోయిన శ్రీనివాస్ ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈసందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ఈద్గాలో ప్రార్థన చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసినందుకు మున్సిపల్‌శాఖ, పోలీస్‌శాఖకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# వరంగల్ తూర్పులో ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

## ఈద్గాలలో ముస్లిం మత పెద్దలతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు పండుగ తోఫాలతో శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నరేందర్

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని మట్టెవాడ, ఎల్బీనగర్, పోర్టు రోడ్డు, ఈద్గాలతో పాటు జామియా మజీద్, జామ మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. అనంతరం ఉర్సు దర్గాకు చెందిన కమల్‌పాషా జామా మజీద్ మహ్మదీయ ప్రెసిడెంట్ ఎండి. అఫ్జల్‌ఖాన్, నివాసాలకు వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాంతి, సౌభ్రాతృత్వం, సోదరభావం, సహాయం, ధానగుణం, కష్టసుఃఖాలను పరస్పరం పంచుకునే సద్గుణాలను ఈ పవిత్ర రంజాన్ మాసం నేర్పిందని మత సామరస్యానికి తెలంగాణ రాష్ట్రం ప్రతీకని రంజాన్ పండుగను రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుతూ పేద ముస్లింలకు దుస్తులు పంపిణీ చేస్తున్నారన్నారు. మసీదులు, ఈద్గాల అభివృద్ధికి మరమ్మత్తులకు నిధులు ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. మైనార్టీల సంక్షేమానికి దేశంలో మరెక్కడ లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్రం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తుందని నియోజకవర్గంలో మైనార్టీ కోసం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశామన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం ఒక సెక్యూలర్ నియోజకవర్గమని అందరు కలిసి కట్టుగా జీవిస్తామన్నారు. హిమాం, మౌజామ్‌లకు నెలకు రూ5వేల చొప్పున గౌరవ వేతనం అందిస్తున్నామని పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు షాదీముబారక్ ద్వారా రూ.1లక్ష116లు ఉచితంగా అందజేస్తున్నామని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ఎల్‌బినగర్‌లోని ఈద్గా, తూర్పు డివిజన్‌లో పలు చోట్ల పేద ముస్లింలకు రంజాన్ తోఫాలను అలాగే బట్టల పంపిణీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. అంతేకాకుండా మైనార్టీ బాలబాలికలకు రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేశామని ముస్లింల అభ్యున్నతికి ఎదుగుదలకు ప్రత్యేక తోడ్పాటు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ముస్లిం సోదర సోదరీమణులు అందరు తమ బందుమిత్రులతో కలిసి రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, ఎండి. ఫుర్ఖాన్, సురేషన, జోషి, ఆకుతోట తేజస్విని శిరీష్, మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు, మైనార్టీ మత పెద్దలు నాయకులు పాల్గొన్నారు.





# వరంగల్ వార్త

## ప్రజల సమస్యలు తీర్చడంలో విఫలమైన ప్రభుత్వాలు



ఖిలావరంగల్, ఏప్రిల్22, ప్రభాతవార్త

దేశంలో ప్రజల మౌళిక సమస్యలైన పేదరికం, నిరుద్యోగం, సామాజిక, ఆర్థిక అసమానతలను రూపుమాపడంలో భారత పార్లమెంటరి వ్యవస్థ పూర్తిగా విఫలమైందని సిపిఐ(ఎం.ఎల్)ప్రజాపంథ వరంగల్ జిల్లాకమిటీ నాయకులు పసునూరి రాజు అన్నారు. శనివారం సిపిఐ(ఎం.ఎల్) 54వ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా జెండాను ఎగురవేసి విప్లవసారథి లెనిన్ 153వ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం రాజు మాట్లాడుతూ.. ప్రజా యుద్ద పంథా ద్వారానే భారత ప్రజలకు విముక్తి సాధ్యమని, కేంద్రంలో మోడి, రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి పెట్టుబడిదారులు, ఆర్థిక దోపిడిదారులకు వత్తాసు పలుకుతున్నారని తీవ్రంగా ఆక్షేపించారు. దోపిడి వ్యవస్థ, కులమతం లేని సమాజాన్ని నిర్మించుకోవడానికి ప్రజలంతా ప్రజాయుద్ద పంథా మార్గంలో పయనించి నూతన ప్రజాతంత్ర విప్లవాన్ని సాదించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మైదం పాణి, మోహన్, నర్సింహరావు, ఎల్లయ్య, వెంకటేష్, రాజు, వెంకటస్వామి, రాజన్న, చిన్నస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల గౌరవవేతన సాదన సభను విజయవంతం చేయాలి

### నడికూడ అద్యక్షులు గడ్డం సర్వేశం



నడికూడ,ప్రభాతవార్త: రేషన్‌డీలర్ల గౌరవవేతన సాదన సభను విజయవంతం చేయాలని నడికూడ మండల అద్యక్షుడు గడ్డం సర్వేశం తెలిపారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దీర్ఘకాలికంగా రేషన్ డీలర్లు ఎదుర్కొనే ప్రధాన సమస్యలు దాటవేసే దోరణిని అవలంబిస్తూ కేంద్రం ప్రభుత్వం ఇస్తున్న కమీషన్‌కు కూడా ఇవ్వకుండా రేషన్‌డీలర్లపై సవతి తల్లి ప్రేమను చూపిసు_ఒడాన్ని నిరసిస్తూ,నామమాత్రపు కమిషన్ల స్థానంలో గౌరవవేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర రేషన్‌డీలర్ల జేపిసి జాక్ నుండి నిరవదిక సమ్మెకు పిలుపునిచ్చిన క్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా రేషన్ డీలర్లను సమాయత్తం చెయ్యడానికి ఈ నెల 25న హన్మకొండలో గౌరవ వేతన సాదన సభ నిర్వహిస్తున్నందున నడికూడ మండలం నుండి రేషన్ డీలర్లు కుటుంబ సభ్యులతో సహా హజరయి సభను విజయవంతం చేయాలన్నారు.ఈ సభకు రాష్ట్ర జేపిసి ప్రతినిదులు హాజరవుతున్నట్లుగా ఆయన తెలిపారు.

## మున్నూరు కార్పోరేషన్ కోసం సంఘటితం అవసరం

### మున్నూరు కాపు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎంపీ రవిచంద్ర

వరంగల్ ప్రభాతవార్త ఎప్రిల్ 22: గ్రేటర్ వరంగల్ హన్మకొండలో మున్నూ రుకాపుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిలుగా మున్నూరు కాపు గౌరవ అధ్యక్షులు ఎంపీ రవిచంద్ర, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే చీఫ్‌విప్ వినయ్ భాస్కర్, జల వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రకాష్, మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు కొండా దేవయ్య లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకే కులం ఒకే సంఘం అనే భావనతో మనమందరం మరింత ఐకమత్యంతో ముందుకు ప్రాతినిధ్యం వహిస్తున్న, ఆయా కార్పోరేషన్స్ ఛైర్మన్లు అందరం ముఖ్యమంత్రి కేసీఆర్ వద్దకు వెళ్లి మున్నూరుకాపుల కోసం ప్రత్యేక కార్పోరేషన్ తో పాటు కోకాపేటలో భవన నిర్మాణానికి మరిన్ని నిధులు సాధిస్తామన్నారు. మన కులానికి, సంఘానికి సంపూర్ణ సహకారం అందించేందుకు కేసీఆర్ ఎల్లప్పుడూ సానుకూలంగానే ఉంటారని తెలిపారు. సంఘానికి హన్మకొండ కాపువాడలో ఉన్న స్థలంలో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి తన తల్లిదండ్రులు వెంకటనర్సమ్మ, నారామణల పేరిట 51 లక్షలు అందజేస్తానని రవిచంద్ర హామీఇచ్చారు. మున్నూ రుకాపులు తాము వెనుకబడిన వారమనే భావన విడనాడాల్సిందిగా హితవు పలికారు. పరస్పర సహకారం, ఐకమత్యంతో ముందుకు సాగితే అన్ని రంగాలలో ఉన్నతంగా రాణించాల్సిన అవసరం ఉందన్నారు. చెప్పారు. ఈ సమావేశంలో వద్దిరాజు వెంకటేశ్వర్లు, రంజిత కృష్ణమూర్తి, శోభారాణి, పుప్పాల ప్రభాకర్, కూసం శ్రీనివాసులు, రమాదేవి, బండి కుమారస్వామి, నాడెం శాంత కుమార్, మాడిశెట్టి మురళి, భద్రి గోరెంట్ల, ఉప్పు రవీందర్, వద్దిరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ది గోపాల్పూర్ రైతు సేవ సహకార సంఘంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు



ఎల్కతుర్తి ప్రభాతవార్త ఎప్రిల్ 22: మండలంలోని గోపాల్ పూర్ గ్రామంలో గురువారం రోజున వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చెయ్యడం జరిగిందని సంఘ అధ్యక్షులు గుజ్జ శ్యామ్ సుందర్ రావు రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమానికి జమ్మికుంట కే.వి.కే. సీనియర్ సైంటిస్ట్ శ్రీ ఎన్ వెంకటేశ్వర్ రావు, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ రాజ్ కుమార్ గ్రామ సర్పంచ్ యం భస్కర్ రావు సంఘ కార్యదర్శిని హెచ్ రాజమౌళి సెంటర్ ఇంచార్జ్ జి.లక్ష్మీ నారాయణ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా కే వి కే సైంటిస్టులు శ్రీ వేణుగోపాల్, శ్రీమతి ప్రశాంతి, ఏ.ఇ.ఓ తిరుపతి కే.వి.కె బి సీఐ.శ్రీ వి.రఘు సంఘ పాలకవర్గ సభ్యులు, రైతులు, గ్రామస్తులు మొదలగు వారు. పాల్గొన్నారు.

## సాఫ్ట్ బాల్ శిక్షణ శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి

### పి.ఈ.టీ. సుమలత



వేలేరు ప్రభాతవార్త ఎప్రిల్ 22: మండల కేంద్రంలోని మల్లికుదుర్ల జడ్పి.హెచ్.ఎస్ పాఠశాల ఆవరణలో వేసవి కాలం ఉచిత శిక్షణ శిబిరం శుక్రవారం మొదలైంది. ఈ కార్యక్రమాన్ని జడ్పిటీసీ చాడసరిత రెడ్డి, సర్పంచ్ గోదల రాజిరెడ్డి, ఎంపీటీసీ బాల్నే వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ కలిసి ప్రారంభించారు. ఈ నెల 21 తేదీ నుండి వచ్చేనెల 1వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 8:30 గంటల వరకు వేసవికాల శిక్షణ శిబిరం కొనసాగుతుందని శిక్షణ నాలుగో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకుచదివే విద్యార్థులందరూ వినియోగించు కోవాలని నిర్వాహకురాలు పి.ఈ.టీ సుమలత తెలిపారు.

# రంజాన్ శాంతిని పెంపొందిస్తుంది



ఖిలావరంగల్, ఏప్రిల్22, ప్రభాతవార్త

ముస్లింల పవిత్ర పండుగ అయిన రంజాన్ పర్వదినం ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తూ శాంతిని కలిగిస్తుందని వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. శనివారం ఖమ్మంరోడ్డు ఈద్గాలో ముస్లింలతో కలసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజానికి శాంతి, సమానత్వాన్ని ఈ పండుగ బోధిస్తుందన్నారు. దానగుణం, కష్టసుఖాలను తెలియజేస్తుందన్నారు. ముస్లింలందరు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని, అల్లాహ్ కృపతో అందరు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా రంజాన్ వేడుకలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ముల్కనూర్ ఎస్సై మహేందర్

భీమదేవరపల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 22: మండల పరిధిలోని ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం రోజున ముల్కనూర్ మసీదు వద్దసీనియర్ నాయకులైన నవాబ్ పాషా పరీష్ వద్దిన్ ఆధ్వర్యంలో రంజాన్ వేడుకలు ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ముల్కనూర్ గ్రామ సర్పంచ్ మాడుగుల కొమురయ్య ముల్కనూర్ ఎస్సై మహేందర్ పాల్గొని ముస్లిం సోదరులతో వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తకీల్ పాషా ఇతర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## రాజకీయంగా ఎవరిపై వ్యక్తిగత కక్షలు లేవు

### సొసైటీ సంఘం చైర్మన్ రవీందర్ గౌడ్

**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 22:**
మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో సొసైటీ చైర్మన్, కేడీసీసీ డైరెక్టర్ శ్రీపతి రవీందర్ గౌడ్ విశాలసహకార సంఘంలో విలేకరుల సమావేశం మాట్లాడుతూ అవినీతికి పాల్పడిన కేసు కోర్టులో నడుస్తుందన్నారు. 6,500 మంది రైతులతో సంఘం నడుస్తుందని తెలిపారు. 2001లో మేము పాలకవర్గం ఏర్పడినప్పటి నుండి అప్పులో ఉండి సిబ్బందికి కూడా, జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉన్నదని అన్నారు. గత పాలకవర్గం మొత్తం నాలుగు కోట్ల రుణాలు ఇస్తే, అధికారం చేపట్టిన మూడు సంవత్సరాల కాలంలో, ఎనిమిది కోట్ల యాభై లక్షలు ఇచ్చామని గుర్తు చేశారు. అదే విధంగా ప్రతి గ్రామములో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నా మన్నారు. గత చైర్మన్ గోలి రాజేశ్వరరావు వ్యక్తిగత దూషణ చేస్తున్నాడని, అది సరికాదని ఆయన అభివృద్ధి చేస్తే అప్పులు ఎలా అవుతాయన్నారు. ఆయన అవినీతికి పాల్పడినట్లు రుజువైతే, కోర్టు తీర్పు ప్రకారం కట్టుబడి ఉంటామని తెలిపారు. ఆయనపై తమకు గాని తమ పాలకవర్గాన్ని ఎలాంటి వ్యక్తిగత కక్షలు లేవని తెలిపారు ఈ సమావేశంలో వైస్ చైర్మన్ శేషగిరి పాలకవర్గం లోకిని సూరయ్య ముప్పు మహేందర్, రాజిరెడ్డి, కాగితపు శ్రీనివాస్, రమ, గోపి శర్మ, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్వమత సమ్మేళనం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ

**వరంగల్ ప్రభాతవార్త ఏప్రిల్ 22:**
సామాజికసేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్న పునేని నరేందర్ అన్నారు. సర్వమత సమ్మేళనం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ పండగ సందర్భంగా 400 మంది పేదలకు దుస్తుల పంపిణీ, అన్నదాన కార్యక్రమం ఎల్బీనగర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ అన్ని మతాల వారు ఒక సంఘంగా ఏర్పడి ట్రస్ట్ ఏర్పాటు చేసుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినంద నీయమన్నారు. సంఘటితంగా ఉండి కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తుంటే ప్రజల్లో ట్రస్టు పట్ల ఎంతో ఆదరన పెరుగుతుందని చెప్పారు. వృద్ధులను, అనాథలను, ఆసదలో ఉన్న వారిని ఆదుకోవడం కనీస మానవ ధర్మమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు మొహమ్మద్ నయిం, ప్రధాన కార్యదర్శి అరుణ్ జేమ్స్, కోశాధికారి మహమ్మద్ అన్సారి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో అక్రమ కట్టడాలను ఆపాలి

### శనిగరం వెంకటేష్

**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 22:**
మండల కేంద్రంలోని భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా సర్వేన 294 గల, ప్రభుత్వ భూమిలో కొందరు వ్యక్తులు భూకబ్జా చేసుకొని షాపింగ్ తో షట్టర్లు వేసి హోటళ్ళు ఏర్పాటు చేసుకొని సొమ్ము చేసుకుంటున్నారని ఈ విషయంపై జిల్లా కలెక్టర్ సిక్త నాయక్ ఆర్.డి.ఓ కు వినతి పత్రం అంద చేసి కబ్జాకు గురౌతున్న విషయాలు శనిగరం వెంకటేష్ మాదిగ దండోర నాయకులు శనిగరం వెంకటేష్ మాదిగ దండోర నాయకులు అర్ సాంబయ్య అన్నారు. ఈ విషయాన్ని మండల ప్రాతికేయుల సమావేశం ఏర్పాటు చేసి వివరించమని అన్నారు. తక్షణమే కబ్జాచేసిన వారిని వెంటనే సంబధిత అధికారులు చొరవ. తీక్షణమే కబ్జాచేసిన వారిని వెంటనే సంబధిత అధికిరులు చొరవ. తీసుకో వాలని అన్నారు. ఈ కార్యక్రమములో శనివారం వెంకటేష్ తో పాటు. రేనుకుంట్ల. సాంబయ్య. అంబాలా. సంతోష్. గొర్రె ఏర్రయ్య అరెపల్లి స్వరూప. రేనుకుంట్ల. పుష్ప. గోర్లే స్వప్న. దోమా. మానస. పాతిమా. మొదలగు మహిళా సంఘ నాయకులు. పాల్గొన్నారు.

## ముస్లిం సమాజానికి రంజాన్ శుభాకాంక్షలు

### రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

**వరంగల్ ప్రభాతవార్త ఏప్రిల్ 22:**
తెలంగాణాలోని ముస్లిం సమాజానికి రంజాన్ సందర్భంగా రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింల భద్రత, సంక్షేమం, సముద్ధరణకు కేసీఆర్ అంకిత భావంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. ఇస్లాం శాంతి, ప్రేమ, దయ, సౌభ్రాతృత్వాన్ని బోధిస్తున్న దని, మహ్మద్ ప్రవక్త బోధనలు నాడు, నేడు, ఎల్లప్పుడూ ప్రపంచ మానవాళికి అవసరమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని ధర్మాలను సమదృష్టితో చూస్తున్నారని ముస్లింల భద్రత, సంక్షేమం, ఉన్నతికి కేసీఆర్ అంకిత భావంతో ముందుకు సాగుతున్నారని, వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు గాను ప్రత్యేకంగా 206 గురుకులాలను నడిపిస్తున్నారని తెలిపారు. రంజాన్ సందర్భంగా పేద కుటుంబాలకు దుస్తులు పంపిణీ చేస్తున్నారని, ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందులు ఇస్తున్నారని తెలిపారు. హైదరాబాదులో డ్రైవర్ ఎంపవర్ మెంట్ ప్రోగ్రాం కింద 78 మంది యువకులకు వాహనాలు అందజేయడం జరిగిందని, రాష్ట్రంలోని 20 వేల మంది మహిళలకు త్వరలో కుట్టుమిషన్లు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. రంజాన్ పర్వదినాన్ని ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవలసిందిగా ముస్లిం సమాజాన్ని కోరారు.

## బాధిత కుటుంబాలకు బీజేపీ అండగా ఉంటుంది

### వరంగల్ జిల్లా నాయకులు కొప్పుల క్రాంతి

**వరంగల్ ప్రభాతవార్త ఏప్రిల్ 22:**
నిరుపేద కుటుంబాలకు బీజేపీ ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని వరంగల్ జిల్లా నాయకులు కొప్పుల క్రాంతి అన్నారు. శుక్రవారం ఖిలా వరంగల్ 38వ డివిజన్ కాపువాడలో కొప్పుల మల్లయ్య ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని వరంగల్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు పరామర్శించారు. వారి కుటుంబాన్ని ప్రగాఢ సంతాపం తెలియజేసారు. అనంతరం 50 కేజీల బియ్యం, ఆర్థిక సాయం అందించేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు అంకాల అఖిల్, అరబాక హరీష్, తాళ్లపల్లి రమేష్, గజ్జి రాజేష్, గై వెంకటేష్, కొప్పుల రవి, కొప్పుల ఈశ్వర్, నగేష్, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి కులస్తులు ఐక్యతగా సమస్యల పరిష్కారానికి పోరాడాలి

### కందకట్ల ప్రకాష్

**వరంగల్ ప్రభాతవార్త ఏప్రిల్ 22:**
మండలం లోని పత్తిపాక గ్రామంలో పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ కమిటీని శుక్రవారం మండల కబిటీ ఆధ్వర్యంలో ఎన్నిక చేశారు. అధ్యక్షుడిగా కందగట్ల హరికృష్ణ, ఉపాధ్యక్షుడిగా తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్, సహాయ కార్యదర్శిగా బంక ప్రవీణ్, కోశాధికారిగా గుర్రం శ్రీకాంత్, కందగట్ల అనిల్, మెరుగు రాజేందర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ మా వంతు బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా కందకట్ల ప్రకాష్ మాట్లాడుతూ మండలం లోని ప్రతీ గ్రామ గ్రామాన పద్మశాలి కుల ఎన్నికలు నిర్వహిస్తున్నామని మని ఇప్పటివరకు కులస్తులు ఐక్యతగా లేనందున ప్రభుత్వం నుండి వచ్చే పతకాలను అందుకోలేక పోతున్నామని, రాబోయే ఎన్నికల రోజుల్లో మేము కూడా ఐక్యతగా ఉన్నామని చెప్పడానికి కమిటీలు వేస్తున్నామని, అందరం కలసి కట్టుగా ఉండి సమస్యం పరిష్కారానికి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ కన్వీనర్ వేణు సామలబిక్షపతి, కందకట్ల ప్రకాష్, కుమారస్వామి మధుసూదన్ పద్మశాలి సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సఖి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### సర్పంచ్ వసంత నాగేశ్వర్

**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 22:**
మండలం లోని వీరనారయనపూర్ గ్రామములో శనివారం రోజున సర్పంచ్ చదిరం వసంత నాగేశ్వర్ అధ్వర్యంలో సఖి సెంటర్ వారు సఖి సెంటర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు చేస్తున్న సేవలు పరవలేనివని గృహ హింస లైంగిక వేదింపులు తోపాటు అపద సమయంలో 100కు గానీ 181 పోన్ చేసి లేదా 08702452115. సఖి సెంటర్ కు పోన్ చెసు కోవచ్చునని అన్నారు. సఖి సెంటర్ కు తెలియ చేస్తే పరిష్కార మార్గలు ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమములో సీఏ శశిత సఖి సెంటర్ కోఆర్డినేటర్ శ్రీదేవి గ్రామ మహిళలు వార్డ్ సభ్యులు గ్రామస్తులు ఉన్నారు.

## రైతులకు వ్యవసాయ చట్టాలపై అవగాహన అవసరం

### ప్రధాన న్యాయమూర్తి కృష్ణమూర్తి

**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 22:**
మండల కేంద్రంలో స్థానిక రైతు వేదిక ప్రాంగణంలో. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రైతులకు వ్యవసాయ చట్టాలపై అవగాహన కల్పించడంతోపాటు, వారికి న్యాయపరమైన సేవలను అందించడానికి, అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ప్రారంభించినట్లు హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ కృష్ణమూర్తి తెలియజేశారు, ఈ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డి.ఎల్.ఎస్.ఏ కార్యదర్శి శ్రీనివాసులు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ దేవులపల్లి శ్రీకాంత్ లు మాట్లాడుతూ రైతుల కోసం అగ్రి లీగల్ ఏడ్ క్లినిక్ ద్వారా రైతులు లబ్ధి పొందాలని వారికి అవసరమైన న్యాయ సలహయ పొందాలని సూచించారు.
లీగల్ కౌన్సిలర్ వాలంటీర్స్ ద్వారా ఏర్పాటు చేసిన, ఈ కేంద్రాన్ని రైతులందరూ వినియోగించేలో వాలని తెలియజేశారు. డిప్యూటీ డైరెక్టర్ షర్ అగ్రికల్చర్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో మొట్టమొదటిసారిగా మండల కేంద్రంలో ఏర్పాటు చేమడం ఆనందమని అన్నారు ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా జడ్పీ చైర్మన్ డక్టర్ మారెపల్లి సుధీర్ కుమార్, అర్ ఏస్ ఎస్ మండల అద్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపిపి తంగడ నగేష్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, వ్యవసాయ శాఖ మండల అధికారి మండల రాజకుమార్, ఏ ఈ ఓ లు తిరుపతి, కళ్యాణి, తదితరులు ఉన్నారు.

## నాయిని నర్సమ్మ కుటుంబాన్ని పరామర్శించిన కిషన్‌రావు

**నడికూడ,ప్రభాతవార్త:**
ఇటీవల రోడ్డు ప్రమాదంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నాయిని భరత్ నానమ్మ నాయిని నర్సమ్మ గాయపడి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బీసీ సంక్షేమ సంఘం రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు వరికెల కిషన్ రావు పరామర్శించారు. వీరితో పాటు బీసీ జిల్లా నాయకులు నర్సింగారావు,ఆరెకుల సంక్షేమ సంఘం నడికూడ మండల అధ్యక్షుడు లోకటి నగేష్ ఉన్నారు.

## రంజాన్‌తోఫా నిత్యవసర సరుకులను పంపిణీ చేసిన కార్పొరేటర్

### గందె కల్పన నవీన్ గుప్తా

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 28వ డివిజన్ ముస్లిం సోదరులకు సుమారు 90 మంది కుటుంబాలకు కేసీఆర్ కిట్లతో పాటు 28వ డివిజన్ కార్పొరేటర్ దంపతులు సేవా దృక్పథంతో వారి సొంత డబ్బులతో 80మంది కుటుంబాలకు రంజాన్ పండుగకు కావాల్సిన నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఇందుకు గాను స్థానిక ముస్లిం సోదారులందరు ఆనందం వ్యక్తం చేస్తూ ఇంతకు ముందుకు ఏ కార్పొరేటర్ కూడా మా దగ్గరికి ఇలా రాలేదని మమ్మల్ని పట్టించుకోలేదని వారు స్థానిక కార్పొరేటర్ కల్పన నవీన్ దంపతులకు బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 28వ డివిజన్ కార్పొరేటర్ ముస్లిం కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ తరుపున పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న నగర మేయర్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ హజ్రత్ మాషుక్ రబ్బాని ఉర్సు దర్గా పీఠాధిపతులు నవీద్‌బాబా, ఉబేద్‌బాబా, షొహెబ్‌బాబా(నబీర)లను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన నగర మేయర్ గుండు సుధారాణి అనంతరం బల్దియా పరిధి 11వ డివిజన్ జెమిని టాకీస్ వద్ద గల ఈద్గా, 39వ డివిజన్ ఖిలా వరంగల్ ఈద్గా యందు నిర్వహించిన కార్యక్రమంలో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ వెంట డిప్యూటి మేయర్ రిజ్వానాషామీం, మసూద్, కార్పొరేటర్లు, బల్దియా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా ముస్లింలకు ప్రభుత్వ తోఫాలు

### రాష్ట్ర నాయకులు నీలం రాజ్‌కిషోర్

**ప్రభాతవార్త పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ మహానగరంలోని 23వ డివిజన్ ఆటో నగర్ మాజీద్ వద్ద బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం రాజ్‌కిషోర్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ తోఫాలను పంపిణీ చేసి ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పేద ముస్లిం ప్రజలకు కేసీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యే నరేందర్ ఆదేశానుసారం ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ డివిజన్ అధ్యక్షులు అన్వర్ సుల్తానా, రెహనా, సర్వర్‌ఫక్రుద్దీన్, యాకుబ్, సర్వర్, పాషా, మహిళా అధ్యక్షురాలు ఇల్లందుల పద్మ, గోపాలస్వామి, గుడి డైరెక్టర్ మనుబోతుల పద్మ, ఉపేంద్ర, శాంతి, మమత, శరత్, నాగరాజు, అఖిల్ ముస్లిం మైనార్టీ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించాలి

### సరైన ధ్రువ పత్రాలు లేకుంటే వాహనాలు సీజ్
### మైనర్లు వాహనాలు నడిపి పట్టుబడితే కఠిన చర్యలు
### వేలేర్ స్టేషన్ ఇన్స్పెక్టర్ హరిత

**వేలేరే ప్రభాతవార్త ఏప్రిల్ 22:**
మండల కేంద్రంలో వాహన దారులు వాహనాలపై ప్రయాణాలు చేసే క్రమంలో ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వేలేర్ స్టేషన్ ఇన్స్పెక్టర్ హరిత అన్నారు. వరంగల్ పోలీస్ కమీషనర్ ఏ.వి.రంగనాథ్ ఐపిఎస్, మేరకు శనివారం దినసరి తనిఖీల్లో భాగంగా మండలంలోని ప్రధాన దారుల్లో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా లైసెన్సులు, వాహనాలకు సంబంధించి పత్రాలు తప్పకుండా ఉండాలని డ్రైవర్లు యూనిఫామ్స్ వేసుకోవాలని అన్నారు. ఈ మధ్య కాలంలో వాహనదారులు నంబర్ ప్లేట్ కనబడకుండా ప్లేటును వంచడం మాస్క్ తగిలించడం నెంబరు కనబడకుండా చేయడం నెంబర్ ప్లేట్ లేకపోవడం నకిలి నెంబర్ వేయించు కోవడం పలు రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని అలా చేస్తే ఆర్టీవో చట్టం ప్రకారం చీటింగ్ కేసులు నమోదు చేయాల్సి వస్తుందని తెలిపారు. ఎక్కువ శాతం లైసెన్సులు లేకుండా పట్టుబడుతున్నారని అందులో మైనర్లు ఎక్కువగా ఉంటున్నారని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని వారు డ్రైవింగ్‌తో పాటు లైసెన్సు లేకపోవడంతో ఎలాంటి ప్రమాదాలు జరిగిన వాహన దారుడు పై లేదా తల్లిదండ్రుల పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో కానిస్టేబుల్ ఉప్పలయ్య, సునీల్, డ్రవర్ అజయ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం కోసమే కేసీఆర్ కృషి

కొడకండ్ల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో శనివారం రబీ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీసీసీబీ వైస్‌చైర్మన్ కె.వెంకటేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి అవసరాలను గుర్తించి వారు అభివృద్ధి చెందాలన్నదే సీఎం కేసీఆర్ మంత్రి దయాకర్‌రావుల లక్ష్యం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఈజీఎస్ కౌన్సిల్ సభ్యుడు అందె యాకయ్య, ఎంపీపీ ధరావత్ జ్యోతి, మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ, జడ్పీటీసీ కెలోతో సత్తెమ్మ, భిక్షపతి, మార్కెట్ చైర్మన్‌పేరం రాము, మండల రైతుబందు అధ్యక్షులు దీకొండ వెంకటేశ్వర్‌రావు, మాజీ జీసీసీ చైర్మన్ గాంధీనాయక్, స్థానిక



సర్పంచ్ పసునూరి మధుసూదన్, అమరేందర్‌రెడ్డి, తదితరులు ఎంపీటీసీ కుందూరు విజయలక్ష్మీ పాల్గొన్నారు.

## అలైబలై తీసుకున్న ఎమ్మెల్యే రాజయ్య



స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

డివిజన్‌కేంద్రంలోని ఈద్గాలో నిర్వహించిన రంజాన్ పర్వదిన వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య శనివారం పాల్గొన్నారు. ఈసందర్భంగా ఈద్గాలో రంజాన్ ఈద్ ఉల్‌పీతర్ పర్వదినంతో ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ముస్లిం సోదరులకు సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ముస్లిం సోదరులతో అలైబలై తీసుకున్నారు. కార్యక్రమంలో కోఆప్సన్ సభ్యుడు మహ్మద్ మైబూబ్‌పాషా, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, ఎండి.దస్తగిరి, ఖాజామోహినుద్దీన్, యాకూబ్, రహ్మతుల్లా, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం




పాలకుర్తి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

వేసవిలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం మండలకేంద్రంలోని శ్రీమహాలక్ష్మీ డెకరేషన్స్ యజమాని రేపాల అశోక్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని, చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, ఎంపీపీ నల్లనాగిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పి.నవీన్, సర్పంచ్ వి.యాకాంతరావు, ముస్కురాంబాబు, మాచర్ల ఎల్లయ్య, మేడారపు సుధాకర్, కుసుమరాజు, కరుణాకర్‌రెడ్డి, జీడి మనోహర్ పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో పిల్లలు జాగ్రత్త

**- ఎస్ఐ ప్రవీణ్**



లింగాలఘణపురం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

ఈత సరదా.. విషాదం కాకూడదని లింగాలఘణపురం ఎస్ఐ ప్రవీణ్ సూచించారు. శనివారం ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులలో తల్లిదండ్రులు తమ పిల్లలను జలాశయాలు, చెరువులు, కాలువలు, కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో సర్పంచ్‌లు ప్రజాప్రతినిదులు జలాశయాల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. వేసవి కాలంలో పాఠశాలలు, కళాశాలకు సెలవులు రావడంతో ఎంతోమంది పిల్లలు యువకులు ఎండవేడి నుంచి సేద తీరడానికి ఈత నేర్చుకోవడానికి జలాశయాల వద్దకు ఈతకు వెళ్లుతుంటారని ఈత నేర్చుకునే పిల్లలు తల్లిదండ్రులు , పెద్దల సమక్షంలో జాగ్రత్త వహించి ఈత నేర్చుకోవాలని, ప్రమాదాలు జరగకముందే పిల్లలపట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని తెలిపారు.

## మూడ నమ్మకాలను నమ్మి మోసపోవద్దు



దుగ్గొండి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

గ్రామాల్లో ప్రజలు మూడ నమ్మకాలను నమ్మి మోసపోవద్ద స్థానిక ఎస్ఐ నవీన్‌కుమార్ అన్నారు. మండలంలోని మహ్మదాపురం గ్రామంలో శనివారం వరంగల్ పోలీస్ కమీషనర్ ఏవి.రంగనాథ్ ఆదేశాల మేరకు దుగ్గొండి పోలీసుల ఆధ్వర్యంలో జాగృతి పోలీసు బృందం కళాప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరుగుతాయన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు. వయసు నిండని పిల్లలకు పెళ్ళిల్లు చేస్తే అనారోగ్యాలా భారిన పడుతారన్నారు. యువకులు, గుట్కా, గంజాయి వంటి వాటికి అలవాటు పడి వారి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ నాగమణి, విలియం, వెంకటేశ్వర్లు, రత్నయ్య, శ్రీనివాస్, నారాయణ, విక్రమ్‌రాజ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## విప్లవోద్యమంలో భాగస్వాములు కావాలి

చెన్నారావుపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

సమసమాజ స్థాపన కోసం జరిగే విప్లవోద్యమంలో ప్రజలు భాగస్వాములు కావాలని సిపిఐఎంఎల్ ప్రజా పంథా రెండు మండలాల సంయుక్త కార్యదర్శి అడ్డూరి రాజు అన్నారు. రష్యన్ విప్లవ రథసారథి లెనిన్ 153వ జయంతి సందర్భంగా సిపిఐఎంఎల్ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనగా నిర్వహించారు. ఈ మేరకు మండలంలోని ఉప్పరపల్లి, లింగాపురం, కోనాపురం గ్రామాల్లో పార్టీ జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75 సంవత్సరాల అసెంబ్లీ, పార్లమెంట్ చరిత్రలో ఎన్ని చట్టాలు వచ్చినప్పటికి పేదరిక నిర్మూళన నిరుద్యోగ సమస్య రూపుమాపడం లేదన్నారు. కేంద్రంలో నరేంద్రమోడి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలుకుతున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జవహార్‌లాల్, వెంకన్న, కుమారస్వామి, కర్ణాకర్, లక్ష్మణ్, రవి, నరేష్, తేజా, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన సీఐ రాఘవేందర్



స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

డివిజన్ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు వివిధ విభాగాలలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని స్థానిక సీఐ అల్లెరాఘవేందర్ ప్రారంభించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో సీఐ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి వున్న ప్రతిభా, నైపుణ్యాలను వెలికి తీయడానికి ఈ శిక్షణ శిబిరం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు జీవన నైపుణ్యాలు అవసరమని తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో చిత్రకళ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.కాళహస్తి, పీడీ శ్రీనివాస్, వేణుమాధవ్, వేదాంతచారి, రజనీకాంత్, జయందర్, హేమాద్రి, మధుసూదనాచారి, ఉమారాణి, అరుణ్‌కుమార్, తిరుమలేష్, కుమార్, తిరుపతి పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా తేనీటివిందుకు హాజరైన గుడివంశీధర్‌రెడ్డి



లింగాలఘణపురం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామంలోని ఆర్‌టీసీ కాలనీలో పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ అజాం స్వగృహంలో రంజాన్ పర్వదినం సందర్భంగా ఆత్మీయ తేనీటి విందు కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర యువనాయకులు,జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి వంశీధర్‌రెడ్డితోపాటుగా నియోజకవర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, మండల పార్టీ అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు దూసరి గణపతి, దిశ కమిటీ సభ్యులు భాగ్య, గ్రామశాఖ అధ్యక్షులు మోటె వీరస్వామి, పాక్స్ డైరెక్టర్ గుర్రం బాలరాజు, వేముల కృష్ణారెడ్డి, జగ్గం ఆనంద్, మార్కెట్ డైరెక్టర్లు బుషిగంపల ఆంజనేయులు, సెవెల్లి మధు, బాల మల్లేశ్, గోపాలదాసు ఉపేందర్, మబ్బు కరుణాకర్, విష్ణు, సైదులు, స్వామి, ముస్లిం మతపెద్దలు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గోదాల కృష్ణారెడ్డి స్మారకార్థం చలివేంద్రం ఏర్పాటు

జనగామ రూరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

జనగామ మండలం పెంబర్తి గ్రామంలో కీ.శే.గోదాల కృష్ణారెడ్డి స్మారకార్థం చలివేంద్రాన్ని శనివారం పూర్ పీపుల్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ జోసఫ్ బాబు, కన్వీనర్ నిర్మల భాస్కర్ ఆధ్వర్యంలో పెంబర్తి దుర్గమ్మ దేవాలయం చైర్మన్ గోదాల వంశీధర్‌రెడ్డి సహకారంతో ఆటోస్టాండ్, బస్టాండ్ సర్కిళ్లలో ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు మండుతున్న ఎండల దృష్ట్యా గ్రామస్తులు, బాటసారులు దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్దిలింగం, చిన్నబోయిన నర్సయ్య, ఆటోయూనియన్ అధ్యక్షులు ఆత్మకూరు కిషన్, హెచ్ఆర్‌సి రైట్‌ప్రొడక్షన్ నాయకులు భక్తి కొమురయ్య, వార్డుసభ్యులు సంకటి యాదగిరి, బంద్రు యాదగిరి పాల్గొన్నారు.

# కార్మికుల క్వార్టర్స్‌ను ఇతరులకు కేటాయించేందుకు కుట్ర

భూపాలపల్లి, ఏప్రిల్22, (ప్రభాతవార్త)

భూపాలపల్లి ఏరియాలో నూతనంగా నిర్మించిన రామప్ప క్వార్టర్స్‌ను ఇతరులకు కేటాయించుటకు కుట్ర జరుగుతుందని ఐఎన్‌టియుసి బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య ఆరోపించారు. పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో జోగ బుచ్చయ్య మాట్లాడుతూ సింగరేణి సంస్థ నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్ రూం క్వార్టర్స్‌ను రాజకీయ , ప్రభుత్వ ఒత్తిడి మేరకు 5 నుండి 10వ బ్లాకు వరకు సింగరేణేతరులకు కేటాయించుటకు రంగం సిద్ధం చేస్తుందన్నారు. కార్మికులు క్వార్టర్స్ లేక అద్దె ఇండ్లలో ఉంటున్నారనే కారణంతో నూతనంగా 994 క్వార్టర్స్‌ను నిర్మించటం జరిగిందని అన్నారు. రామప్ప కాలనీలో బ్యారక్స్‌లలో నివసిస్తున్న వారికి 2 శాతం హెచ్ఆర్ఎ



చెల్లిస్తున్నందున మొదట ప్రాధాన్యత కల్పించాలని, భూపాలపల్లి ఏరియాలో క్వార్టర్స్ కొరత ఉన్నందున కార్మికులు అద్దె ఇండ్లలో ఉంటున్నందున గతంలో కేటాయించిన క్వార్టర్స్‌ను సైతం రద్దు చేసి సింగరేణిలో పనిచేస్తున్న వారికి మాత్రమే కేటాయించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియాలో సింగరేణి గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని, కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సింగరేణి కార్మికుల కోసం నిర్మించిన క్వార్టర్స్‌ను రెండు కార్మిక సంఘాల వైఫల్యం వలన సింగరేణేతరులకు కేటాయించటం జరిగిందని వెల్లడించారు. కార్మికులకు జరుగుతున్న మోసాలను ఐఎన్‌టియుసి అడ్డుకుంటుందని జోగ బుచ్చయ్య అన్నారు. ఈ సమావేశంలో నాయకులు వేణుగోపాల్ యాదవ్, సిరంగి రాజయ్య, బండి శ్రీనివాస్, పొనగంటి క్రిష్ణ, సిహెచ్ లక్ష్మీనారాయణ, రాజయ్య పాల్గొన్నారు.

## మనిషిలోని చెడును రూపుమాపే పండుగ రంజాన్

భూపాలపల్లి, ఏప్రిల్22, (ప్రభాతవార్త)



మానవునిలోని చెడు భావ నలను, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని బాంబులగడ్డ ఈద్గాలో ముస్లీం సోదరులు నిర్వహించిన రంజాన్ వేడుకల్లో పాల్గొని ఈద్ ముబారక్ తెలిపారు. ముందుగా గండ్ర సత్యనారాయణరావుకు కాంగ్రెస్ నాయకులు, ముస్లీం సోదరులు పెద్ద సంఖ్యలో స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ముస్లిం సోదరులు కఠోర ఉపవాస దీక్షలతో క్రమశిక్షణ, దాన దర్మాలతో ఈ పండుగ మానవాళికి ఇచ్చే గొప్ప సందేశం అని అన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని గుర్తు చేశారు. ఈ వేడుకల్లో మైనార్టీ నాయకులు ఫాజిల్, టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంపటి భువనసుందర్, నాయకులు బుర్ర కొంరయ్య, అంబాల శ్రీనివాస్, పిప్పాల రాజేందర్, మహేందర్, హఫీజ్, ఉస్మాన్, తోట రంజిత్, పృథ్వీ, సుభాష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్వార్టర్ల కేటాయింపుపై దుష్ప్రచారం మానుకోవాలి

కోల్‌బెల్ట్, ఏప్రిల్22, (ప్రభాతవార్త)

భూపాలపల్లి ఏరియాలోని రామప్ప క్వార్టర్స్‌ను ఇతరులకు కేటాయిస్తున్నట్లు కొన్ని సంఘాలు చేస్తున్న దుష్ప్రచారంను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం స్టీరింగ్ కమిటీ ఇంచార్జీ బడితెల సమ్మయ్య ఖండించారు. పట్టణంలోని బ్రాంచి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం మే 3న కేటాయించే క్వార్టర్ల కేటాయింపు చేయటం జరుగుతుందని, ఒక కార్మిక సంఘం మాత్రం కార్మికుల్లో గందరగోళంను సృష్టించటం కోసం ఇతరులకు క్వార్టర్స్‌ను కేటాయిస్తున్నట్లు ప్రచారం చేయటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. రామప్ప కాలనీలోని క్వార్టర్స్‌ను కార్మికులకు కేటాయించాలని సింగరేణి యాజమాన్యంను గుర్తింపు సంఘంగా కోరగా సానుకూలంగా స్పందించిందని అన్నారు. ఈ క్రమంలో ఆరోపణలు చేయటం సరికాదన్నారు. ఈ సమావేశంలో నాయకులు మిరుపాల నర్సింగరావు, వారణాసి గౌరిపతిశర్మ, రత్నం సమ్మిరెడ్డి, చల్ల జక్కిరెడ్డి, తుమ్మేటి రఘోత్తంరెడ్డి పాల్గొన్నారు.



# సింగరేణి పరిరక్షణ కోసం బిఎంఎస్

### పోరాటానికి బీజేపీ సంపూర్ణ మద్దతు

భూపాలపల్లి, ఏప్రిల్22, (ప్రభాతవార్త)

సింగరేణిలో రాజకీయ జోక్యం పోవాలంటే కార్మికులు బీఎంఎస్ గుర్తింపు సంఘంగా ఎన్నుకోవాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి కోరారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6వ గని వద్ద నిర్వహించిన గేట్ మీటింగ్‌లో కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ వస్తే నూతన గనులను ప్రారంభిస్తామని పలికిన సీఎం కేసీఆర్ బొగ్గు గనుల్లో ప్రవేట్ వాళ్లకు అప్పగించటం జరిగిందని, బొందలగడ్డగా మార్చే ఓపెన్‌కాస్టు గనులను మూసివేస్తామని ప్రకటించి నేడు అమలు చేస్తున్నారని అన్నారు. సింగరేణిలో టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన అనంతరం రాజకీయ జోక్యం పెరిగిందని, దీంతో సింగరేణి సంస్థ నాడు లాభాలతో ఉండగా నేడు నష్టాల బాటలో పయనిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థల నుండి సింగరేణికి రూ



25 వేల కోట్లు బకాయిలు రావల్సి ఉండగా నేటి వరకు చెల్లించటం లేదని ఆరోపించారు. తెలంగాణ స్వరాష్ట్రం కోసం 35 రోజుల పాటు సకల జనుల సమ్మె చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి సంస్థ దివాళా తీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన గనులను చేపట్టకుండా తాడిచర్ల బ్లాక్‌ను ఎవరికి కేటాయించారో తెలపాలని, కోయగూడెంలో వేసిన టెండర్ బినామి, లిక్కర్ స్కామ్ అరవింద చరత్‌చంద్ర ఎవరి బినామో తెలపాలని డిమాండ్ చేశారు. కోలిండియాలో కార్మికుల అలవెన్స్‌లపై ఐటి మాఫీ సింగరేణిలో ఎందుకు వర్తించటం లేదని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసి టీబీజీకేఎస్‌లో గెలుపులో ప్రథమ పాత్ర పోషించి అటు బిఆర్ఎస్ పార్టీకి సింగరేణికి నమ్మకంగా పనిచేసిన వారిని పట్టించుకోకుండా తన స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని బీఎంఎస్ బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ ఆరోపించారు. టీబీజీకేఎస్ నాయకులు ఆధిపత్య పోరుతో పాటు అక్రమాలకు పాల్పడుతున్నందున అందులో పనిచేస్తున్న నాయకులు యూనియన్ పట్ల విభేదించి బయటకు వస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా కేటికే 6వ గని ఆవరణలో టీబీజీకేఎస్‌కు చెందిన రాసకట్ల నర్సింగరావు తన అనుచరులతో బీఎంఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లం శ్రీనివాస్, కే భాస్కర్, అన్నం శ్రీనివాస్, విసుజేందర్, సాంబయ్యగౌడ్, రఘుపతిరెడ్డి, పాండ్రాల మల్లేష్, జనార్ధన్, బత్తుల స్వామి, రేణుకుంట్ల మల్లేష్, కదారి శంకర్, ఎండి యూసుఫ్, సదానందం, దామోదర్, పాల్గొన్నారు.




## మాయమాటలు చెప్పే ప్రభుత్వాన్ని దించాలి

రేగొండ, ఏప్రిల్22, (ప్రభాతవార్త)



మాయమాటలు చెప్పే ప్రభుత్వాన్ని ప్రజలందరు గ్రహించి ప్రభుత్వాన్ని దించాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. రేగొండ మండలంలోని గోరికొత్తపల్లి గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డి అధ్వర్యంలో దీక్ష, వంటవార్పు కార్యక్రమంను ఏర్పాటు చేయగా చందుపట్ల కీర్తిరెడ్డి మాట్లాడారు. గోరికొత్తపల్లి గ్రామను మండలం చేస్తామని ప్రకటించిన బిఆర్ఎస్ నాయకులు నేడు సర్దిచెప్పటం జరుగుతుందని అన్నారు. భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకట రమణారెడ్డి గోరికొత్తపల్లిని మండలంగా చేస్తామని ప్రకటించి నేటికి అమలు చేయటం లేదన్నారు. తక్షణమే మండలంగా గెజిట్ నోటిఫికేషన్ ఇప్పించని పక్షంలో ఎంఎల్ఎ పర్యటనను అడ్డుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడునూతుల నిషిదర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు లింగంపల్లి ప్రసాద్‌రావు, తిరుపతిరావు, సుంకరి మనోహర్, మెతుకుపల్లి బుచ్చిరెడ్డి, పెండెల రాజు, ఓమాజీ, తిరుపతి, అనిల్, నిమ్మల సూర్యం, అశోక్, విమలబాయ్, దామోదర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు రంజాన్ విందు

భూపాలపల్లి, ఏప్రిల్22, (ప్రభాతవార్త)



రంజాన్ పర్వదినం సందర్భంగా పట్టణంలోని జమా మసీదు అబ్బాసీయా కమిటీ చైర్మన్ కమాలోద్దీన్ తమ ఇంటిలో శనివారం భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డికి విందు ఇచ్చారు. ఈ సందర్భంగా రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కౌన్సిలర్ సిరువ అనిల్, నాయకులు షఫీ, ఎండి ఇర్ఫానీ, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామక పత్రాలను అందజేసిన జీఎం

భూపాలపల్లి, ఏప్రిల్22, (ప్రభాతవార్త)

భూపాలపల్లి ఏరియాలో కారుణ్య నియామకం ద్వారా నియమించబడిన ఐదుగురికి శనివారం నియామకపు పత్రాలను సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అందజేశారు. సింగరేణి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పత్రాలను అందజేసిన అనంతరం మాట్లాడారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావటం అదృష్టంగా భావించి సంస్థ మనుగడ కోసం పనిచేయాలని, సంస్థకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యంను చేరుకునేందుకు కృషి చేయాలని సూచించారు. డీజీఎం కవీంద్ర, అజ్మీర తుకారాం, రాజగోపాల్, కుమారస్వామి, క్రాతికుమార్, నాయకులు కొరిమి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



# సాయుధపోరాట పంథాయే సరైన మార్గం

### -ఘనంగా లెనిన్ జయంతి వేడుకలు

*మహబూబాబాద్ రూరల్, , ప్రభాతవార్త*

రివిజనిస్టు విధానాలను వ్యతిరేకిస్తూ పార్లమెంట్ పంథాన్ని తిరస్కరించి భారత పీడిత ప్రజల విముక్తికి, దీర్ఘకాలిక సాయుధ పోరాట పంథమే సరైన మార్గమని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి హలావత్ లింగ్యానాయక్ అన్నాడు. శనివారం మండలంలోని కంబాలపల్లి, సంద్రళ్లగూడెం గ్రామాలల్లో పార్టీ ఆధ్వర్యంలో లెనిన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారత విప్లవకారులు సిపిఐఎం.ఎల్ పార్టీని స్థాపించారని నాటినుండి నేటి వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం దున్నేవాడికే భూమి లక్ష్యంగా భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి లక్షలాది ఏకరాల భూములను, పోడుభూములను పేద ప్రజలకు సాదించిపెట్టారని అన్నారు. నాటి బత్తుల వెంకటేశ్వర్‌రావు నుండి మొదలుకొని నిన్నటి పూనెం లింగన్న వరకు అనేకమంది కమ్యునిస్టు విప్లవ యెదులు భూటకపు ఎన్‌కౌంటర్‌లో



వేలాదిమంది విప్లవకారులు తమ ప్రాణాలను బలిదానం చేశారని పెర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతూనే భారత ప్రజల విముక్తికి నూతన ప్రజాస్వామిక విప్లవం లక్ష్యం కోసం దీర్ఘకాలిక ప్రజాయుద్ద పంథా మార్గంలో ప్రతిఘటన పోరాట అవగాహనతో సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కోటేష్, లక్ష్మయ్య, కసనబోయిన ఐలయ్య, లింగంపల్లి లింగయ్య, యాకయ్య, నారాయణ, హుషన్, దుర్గయ్య, విజేందర్, సురేష్, నర్సయ్య, రమేష్, హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

-రెడ్యాలలో..

దేశంలోని పాలకవర్గాలు ఒకేరకమైన ఆర్థిక, రాజకీయ విధానాలను అమలుచేస్తూ నేటి



స్థితులు ప్రత్యేకించి హిందుత్వం, ఫాసిజాన్ని యావత్ దేశంపై మతోన్మాదాన్ని రుద్దుతున్న వేళ నక్సల్‌భరి పంథా ప్రాధాన్యత మరింత పెరిగిందని అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జు దేవేందర్ తెలిపారు. సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండలంలోని బామండ్లపల్లి లక్ష్మిపురం, కంబాలపల్లి, నడివాడ, జమాండ్లపల్లి, రంగశాయిపేట, రెడ్యాల. పూసపల్లి, బొడగుట్టతండా, సికింద్రబాద్ తండా గ్రామాలల్లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చారి, హరిష్, సందు వెంకన్న, వెంకటనారాయణ, లచ్చిరాం, హేమ్ల, సొమిరెడ్డి, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

-----

## ఘనంగా రంజాన్ వేడుకలు

*మహబూబాబాద్, ఏప్రిల్22, ప్రభాతవార్త*

మున్సిపాలిటి పరిధిలో ముస్లింలు రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయాన్నె ముస్లింలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నూతన వస్త్రాలు ధరించి ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. నెలవంక కనిపించడంతో ఉపవాస దీక్షలు విరమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న ఈద్గాలు ముస్లింలతో కలసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదురుగా ఉన్న ఈద్గాలో ఈద్-ఉల్-ఫితర్ లో పాల్గొని



ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నా, పెద్ద తారతమ్మం లేకుండా ముస్లింలు అందరు అలాయ్ బలాయి చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తమకు ఉన్నదాంట్లో పేదవారికి దానధర్మాలు చేశారు. దీంతో ముస్లింలు ఉన్న కాలనీల్లో పండగువాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి,



వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, పట్టణ అధ్యక్షుడు గద్దె రవి, రాష్ట్ర నాయకులు మార్నేని వెంకన్న, బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, ముస్లిం సొదరులు పాల్గొన్నారు.

# సిపిఐ(ఎం.ఎల్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*మహబూబాబాద్, నెహ్రూసెంటర్, ప్రభాతవార్త*

సిపిఐ(ఎం.ఎల్) 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని బట్టు అంజయ్య నగర్, కొమ్ము సోమయ్య, విక్రం నగర్‌లో చైతన్య జెండాను సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి రాష్ట్ర కమిటీ సభ్యులు మండల వెంకన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం.ఎల్) డివిజన్ కార్యదర్శి హెచ్.లింగన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దోపిడి వ్యవస్థను నిర్మూలించి నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాదించకుండా ప్రజలకు భూమి, బుక్తి, విముక్తి అనేది సాధ్యం కాదని ప్రజల విముక్తి కోసం విరోచితంగా పోరాడి అమరుడైన, కామ్రేడ్ లెనినల్‌కు రెండునిమిషాలు సంతాపం ప్రకటించారు. దోపిడి పాలకవర్గాల పల్లకిని మోసి దోపిడి విధానాలను బలపరుస్తూ పార్తమెంటన పంథాను తిరస్కరించి 1968లో సిపిఐ (ఎం.ఎల్) నుండి బయటకు వచ్చి 1969ఏప్రిల్ 22నాడు మార్క్సిస్టు లెనిన్ జయంతి సందర్భంగా సిపిఐ(ఎం.ఎల్)గా అవతరించిందన్నారు. ఈ



కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు అలీ, ఏకాంబరం, కృష్ణ, లింగన్న, రజిత, పద్మ, వేణు, సురేష్, వీరస్వామి, శైలజ, మునిత, కల్పన, అనిత, జయమ్మ, లాలు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన బలరాంనాయక్



*మహబూబాబాద్, ఏప్రిల్22, ప్రభాతవార్త*

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మాజీ కేంద్ర మంత్రి పొరిక బలరాంనాయక్ రంజాన్ వేడుకల్లో పాల్గొని ముస్లింలల్లో నూతన ఉత్సాహన్ని నింపారు. ఈద్ ముబారక్ బాయ్ అంటూ ముస్లింల అందరిని పలకరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ నాయకుల ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి అతిధ్యాన్ని స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లింలు సంతోషంగా ఉన్నారని రానున్నది మళ్లీ మన కాంగ్రెస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. ముస్లింలకు అల్లా ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ముస్లిం మైనార్టీ నాయకులు ఉన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

*డోర్నకల్, ఏప్రిల్22, ప్రభాతవార్త*

మండలంలోని పలు గ్రామాల్లో ముస్లింలు శనివారం రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్న,పెద్దా తారతమ్మం లేకుండా ఒకరికొకరు ఆలింగణం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉదయాన్నే ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. తమ పెద్దవాళ్లను స్మరించుకున్నారు. ప్రజలందరు సుఖశాంతులతో ఉండాలని,



అల్లా దీవెనలు ఎప్పుడూ ఉండాలని కోరుకున్నారు.

# మహబూబాబాద్ వార్త

## అకాల వర్షం.. అపార నష్టం

*మరిపెడ, ఏప్రిల్22, ప్రభాతవార్త*





ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో అర్ధరాత్రి వీచిన గాలివాన బీభత్సానికి మున్సిపాలిటీ కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాలలో రేకుల ఇండ్ల రేకులు గాలికి లేచిపోయాయి. చెట్లు విరిగి రోడ్లపై పడ్డాయి. పలు ప్రాంతాలలో విద్యుత్ స్థంభాలపై పడడంతో తీగలు తెగిపడి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దీంతో మున్సిపాలిటీ కేంద్రం అందకారంలో మునిగిపోయింది. వందలాది ఎకరాల్లో మామిడికాలయ నెలమట్టం అయ్యాయి. సుమారు 20లక్షల రపాయల వరకు ఆస్తినష్టం వాటిల్లిందని మున్సిపాలిటీకి చెందిన మామిడి రైతులు గూడూరు బిక్షపతి, బోయిన మల్లయ్య, నారంరెడ్డి వెంకట్‌రెడ్డిలు తెలిపారు. తక్షణమే అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో విచారణ జరిపి తగిన నష్టపరిహారం చెల్లించాలని నష్టపోయిన మామిడిరైతులు, ఇల్లు కోల్పోయిన బాధితులు వేడుకుంటున్నారు.

### పిడుగుపాటుతో ఒకరు మృతి.. ఇద్దరికి తీవ్ర గాయాలు

*మరిపెడ, ఏప్రిల్22, ప్రభాతవార్త*

ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం రావడంతో పిడుగుపాటుకు గురై ఒకరు మృతిచెందగా మరో ఇద్దరికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని వెంకంపాడు గ్రామంలో చొటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఊడుగుల శ్రీనివాస్, ఈశ్వర్, నాగరజు మరికొంతమంది గ్రామస్థులు సమీపంలోని చెరువుకట్ల వద్ద వరిధన్యాన్ని ఆరబోశారు. అర్ధరాత్రి గాలివాన దుమారం తీవ్రంగా వస్తున్న నేపథ్యంలో ధాన్యంపై పట్టాలు కప్పారు. వర్షం తీవ్రంగా రావడంతో వారంతా పక్కనే ఉన్న ట్రాక్టర్ కింద కూర్చున్నారు. ఒక్కసారిగా పిడుగుపడి ఉడుగుల శ్రీనివాస్(21) అక్కడికక్కడే మృతిచెందగా ఈశ్వర్, నాగరాజులకు తీవ్ర గాయాలైయ్యాయి. వీరిని 108వాహనంలో మహబూబాబాద్ ఆసుపత్రికి తరలించారు. కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

### -కిక్కిరిసిన ఈద్గాలు, మసీదులు

### -ప్రార్ధనల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, ముస్లింలు



*మరిపెడ, ఏప్రిల్22, ప్రభాతవార్త*

మండలంలోని వివిధ గ్రామాలల్లో ముస్లింలు శనివారం రంజాన్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శుక్రవారం రాత్రి ఆకాశంలో నెలవంక కనిపించడంతో నెలరోజుల పాటు నిష్టతో చేపట్టిన ఉపవాస దీక్షలు విరమించారు. ముస్లింలు ఆనందోత్సవాల మద్య చిన్నా,పెద్ద తేడా లేకుండా వేడుకలను జరుపుకున్నారు. మిత్రులు, ఇరుగుపొరుగువారిని ఆలింగణం చేసుకొని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. రంజాన్‌ను పురస్కరించుకొని ఈద్గాలు ముస్లింలతో కిటకిటలాడాయి. ముస్లింలు ఉన్న పలు వీదుల్లో పండుగ వాతావరణం నెలకొంది.

## ఛలో హైద్రాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

*కురవి, ఏప్రిల్22, ప్రభాతవార్త*

హమాలీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 29న తలపెట్టిన ఛలో హైద్రాబాద్‌ను జయప్రదం చేయాలని సంఘం జిల్లా కోశాధికారి పొతుగంటి మల్లయ్య అన్నారు. శనివారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. హామాలీలందరికి వెల్ఫేర్‌బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. హైద్రాబాద్‌లోని లెబర్ కమిషనర్ కార్యాలయానికి వెళ్తున్న నేపథ్యంలో కార్మికులందరు కలసిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపేంద్రచారి, లింగన్న, వెంకన్న, బిక్షపతి, సోమయ్య, సంపత్, పేరారం సంపత్, కుమార్, రాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## న్యూడెమోక్రసీ ఆవిర్భావ దినోత్సవం

నెల్లికుదురు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని భస్టాండ్ చౌరస్తాలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆవిర్భావ దినోత్సవంను శనివారం నెల్లికుదురుతోపాటు పలు మండలాల సంయుక్త కార్యదర్శి ఇరుగు అనీల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....మహోనీయుడు కామ్రెడ్ లెనిన్ 153వ జయంతి, సిపిఐఎంఎల్ ఆవిర్భవించి 54సంవత్సరాలు పూర్తైన క్రమంలో మండల కేంద్రంలో ప్రజాపంథ జెండాను ఆవిష్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మురళి,ప్రశాంత్, శరత్, రాజు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ పండుగ

ఇనుగుర్తి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిద గ్రామాల్లో ముస్లీంల పవిత్ర పండుగ రంజాన్‌ను శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ముస్లీం సహోదరులు ఈద్ ఉల్..పితర్ ముభారక్ ఈద్గా వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫిరోజ్, నభి, రహీం,పాష, మహాబూబ్‌పాష,సలీం,ఈసుబ్,జలీల్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు వసతులు కల్పించాలి

ఇనుగుర్తి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీలకు మంచి నీరు, నీడ వసతిని కల్పించాలని పలువురు ఉపాధిహామీ కూలీలు డిమాండ్ చేస్తున్నారు. శుక్రవారం మండలంలోని కోమటిపల్లి, చిన్నముప్పారం గ్రామాల్లో గత కొన్ని రోజులుగా ఉపాధిహామీ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ కూలీలు పలువురు విలేకరులతో మాట్లాడుతూ.... ఉపాధిహామీ పనులను ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 12గంటలకు వరకు చేయిస్తున్నారని, ప్రస్తుతం ఎండలు ఉధృతమై 40డిగ్రీల పైన్నే నమోదు అవుతున్నాయన్నారు. ఈ క్రమంలో పని ప్రదేశంలో మంచినీటి వసతి,నీడకోసం టెంట్‌వసతులు లేకపోవడంతో ఎండదెబ్బ తగిలే ప్రమాధం ఉందన్నారు. అధికారులు స్పందించి పని ప్రదేశంలో అన్ని వసతులు కల్పించడంతోపాటు రోజువాలి కూలీ రూ.3వందలు చెల్లించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లింలు పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. మున్సిపల్ పరిధిలోని ఈద్గా వద్దకు ఉదయాన్నే చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలుక సతీష్, కుమార్, కిషోర్ తదితరులు ఈద్గా వద్దకు చేరుకొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ అలాయ్ బలాయ్ తీసుకున్నారు.

## గురువుకు పూర్వ విద్యార్థుల సన్మానం

నెల్లికుదురు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



ఉమ్మడి మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన పంజాల సత్తయ్య తెలుగు ఉపపాధ్యాయులు మూడు దశాబ్దాల ఏడు సంవత్సరాలు ఎందరికో పాఠాలు భోదించిన సారును మరువలేని 1985..86 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు శనివారం అదే గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయుని స్వగృహానికి వచ్చి శాలువాలు, మెమోంటాలతో,గురు దక్షణగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్యామల,నార బత్తోజు అరుణ, తిరునగిరి కృష్ణమాచార్యులు, ఏఎస్ఐ కందునూరి వెంకన్న గౌడ్, వద్దిరాజు పెద్ద వెంకన్న, చిన్న వెంకన్న, పంజాల వాసుదేవ్, బైరు మల్లేషం,బొమ్మెర వెంకన్న, నాయిని మల్లయ్య, వెంకట్‌రెడ్డి,జొన్నలగడ్డ రాంరెడ్డి, బైరు వెంకన్న,బైరు ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## 6వ ర్యాంక్ సాధించిన టిఎస్‌డబ్లూ అర్ఎస్ జూనియర్ కళాశాల విద్యార్థిని

ఇనుగుర్తి, ఏప్రిల్ 22,ప్రభాతవార్త



మండల కేంద్రంలోని టిఎస్‌డబ్లూ అర్ఎస్ జూనియర్ కళాశాల విద్యార్థినికి ఇటీవల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 5న నిర్వహించిన టిజీ యూజి సెట్ నిర్వహించిన ఎంట్రెన్సులో కె సిరి అనే విద్యార్థినికి 6వ ర్యాంక్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయ లలిత తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...తమ కళాశాలలో నాణ్యమైన విద్యతోపాటు ఎంట్రెన్సులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. తమ కళాశాలకు ర్యాంక్ రావడం పట్ల విద్యార్థిని సిరితోపాటు కళాశాల అద్యాపక బృందాన్ని అభినందించారు.

## రాష్ట్ర 3వ మహాసభలను జయప్రధంచేయండి రజకసంఘం

నెల్లికుదురు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



రజకసంఘం రాష్ట్ర 3వ మహాసభలను జయప్రధం చేయాలని అసంఘం మండల అధ్యక్షులు వరిపెల్లి ఉప్పలయ్య పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని రజకవార్డులో సంబంధిత గోడపత్రికను సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వాలు మారుతున్న రజకులను మాత్రం ఏ ప్రభుత్వం పట్టించుకుని వారి అభివృద్ధికి తొడ్పటం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన రజకులకు ఒరిగింది ఏమియూ లేదన్నారు. ఈ క్రమంలో రజకుల హోక్కులపై చేపడుతున్న తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర 3వ మహాసభలను ఏప్రిల్ 29,30 తేదిల్లో వీరనారి ఐలమ్మ ప్రాంగణం, వైష్ణవి పంక్షన్‌హాల్ జనగామలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 29న ఉదయం 11గంటలకు ప్రెస్టన్ గ్రౌండ్ నుండి మహా ప్రధర్శన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని రజకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కన్వీనర్ పున్నం సారయ్య,తొర్రూరు మండల కార్యదర్శి పొడకంటి శేఖర్, గ్రామశాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య,జిల్లా నాయకులు వరిపెల్లి పూర్ణచందర్, సట్ల యాకయ్య, కందగట్ల ఈశ్వర్, వరిపెల్లి లక్ష్మయ్య,మల్లయ్య, శ్రీను, యాకన్న తదితరులు పాల్గొన్నారు

# తొర్రూరు వార్త

## ప్రజావ్యతిరేక ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలి

దంతాలపల్లి, ఏప్రిల్22, ప్రభాతవార్త



ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతున్న ప్రజావ్యతిరేక ప్రభుత్వాలకు రానున్న రోజుల్లో ప్రజలు బుద్ధిచెప్పాలని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయన్న అన్నారు. శనివారం మండలంలోని బొడ్లాడ క్రాస్‌రోడ్డు వద్ద సీపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగన్న, యాకయ్య, బిక్షపతి, యశోధ, యాకుబ్, సిమ్మ, కమలాకర్, యాకసాయిలు, కొమురయ్య, లింగయ్య, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపై దోపిడి అంతం కోసం పోరాడాలి

తొర్రూరు రూరల్, ఏప్రిల్22, ప్రభాతవార్త



నిత్యం సమాజంలో పేదప్రజలపై జరుగుతున్న దోపిడిని అంతచేయడం కోసం పోరాటాలకు సిద్దంకావాలని సిపిఐ(ఎం.ఎల్) ప్రజాపంథ ఉమ్మడి వరంగల్ జిల్లా సహాయకార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. శనివారం డివిజన్‌కేంద్రంలో సిపిఐ(ఎం.ఎల్) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో పెట్టుబడిదారులు కార్పోరేట్ కంపెనీలు ప్రజానికాన్ని దోచుకుంటున్నాయాన్నరు. వీటికి వ్యతిరేకంగా 54సంవత్సరాల క్రితం విప్లవకారుల నాయకత్వంలో ఏర్పడిన సిపిఐ(ఎం.ఎల్) పేద ప్రజలకు అనేక విజయాలను సాదించిపెట్టిందన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్దంకావాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, దేవేందర్, సాయిలు, మధు, పుల్లన్న, బాలు, వెంకన్న, మోహన్, భద్రయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి మానసిక దివ్యాంగులకు అన్నదానం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లిలోని స్ఫూర్తి మానసిక దివ్యాంగులకు శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి వెల్లంపల్లి శ్రీనివాస రావు మాతృమూర్తి స్వర్గస్తులైన కీర్తిశేషులు వెల్లంపల్లి రమాదేవి సంవత్సరీకంను పురస్కరించుకొని స్ఫూర్తి దివ్యాంగుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమం, పండ్లు పంపిణీ చేశారు. ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. పనట్టణ ప్రజలు తమ ఇళ్లల్లో బర్త్‌డేలు, పెళ్లి రోజులను ఆడంబరాలకు పోకుండా ఇలాంటి వారి మధ్య జరుపుకొని, వారి సేవ చేయాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పర్ష సమ్మయ్య, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లె సదానందం, సంధ్య తదితరులున్నారు.

# కొనసాగుతున్న విఓఎల సమ్మె



**బిజెపి నాయకుల సంఘీభావం**

గూడూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

తమ డిమాండ్ల పరిష్కారం కొరకు రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో ఐకెపి విఓఎలు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా మండలానికి చెందిన విఓలు కూడా గూడూరులో చేపట్టిన సమ్మె శనివారం నాటికి ఆరవ రోజుకు చేరుకుంది. సమ్మె ప్రారంభించిన నాటి నుండి పలు రాజకీయ పార్టీల నాయకులు వారికి సంఘీభావం తెలుపుతున్న క్రమం లో బిజెపి కూడా వీరికి సంఘీ భావం తెలిపింది. ఈమేరకు బిజెపి గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్‌నాయక్ శుక్రవారం స్థానిక బిజెపి నాయకులతో కలిసి విఓఎల సమ్మె శిబిరాన్ని సందర్శించి వారితో పాటు శిబిరంలో బైఠాయించారు. సమ్మె శిబిరంలో విఓఎలు చెవుల్లో పూలు పెట్టుకొని నిరసన తెలపగా బిజెపి నాయకులు కూడా చెవుల్లో పూలు పెట్టుకొని వారికి మద్దతు పలికారు. ఈ సందర్భంగా హుసేన్‌నాయక్ మాట్లాడుతూ విఓఎల సమ్మెపై ప్రభుత్వం వెంటనే స్పందించి వారి న్యాయమైన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా హుసేన్‌నాయక్‌కు విఓఎలు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి, బిజెపి జిల్లా కార్యదర్శి చెల్పూరి వెంకన్న, రాంబాబు, మల్లయ్యగౌడ్, వెంకటేశ్వర్లు, నాగరాజులతో పాటు స్థానిక ఆ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

# కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపునకు రేవంత్ కృషి



గూడూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కృషితో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాం గ్రెస్ గెలుపు ఖాయమని గూడూరు మ ండలానికి చెందిన యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ అన్నారు. కరా ్ణటక ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ పక్షాన ప్రచారం చేసేందుకు స్టార్ కాంపైనర్‌గా రేవంత్‌రెడ్డిని అధిష్టానం నియమిం చడం పట్ల సతీష్‌గౌడ్ హర్షం వ్యక్తం చేసారు. ఈమేరకు రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాస గృహంలో కలిసిన సతీష్‌గౌడ్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సతీష్‌గౌడ్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కర్ణాటక కాంగ్రెస్‌కు రేవంత్‌రెడ్డి సహాయ సహకారాలు ఎంతగానో ఉపయోగ ్పడ తాయన్నారు. అదే విధంగా ఆయన నాయకత్వంలో తెలంగాణా రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పూర్తి జవసత్వాలతో ఉందన్నారు. అధికారపార్టీ అవినీతి అక్రమాలను ఎప్పటికప్పు ్పుడు ఎండగట్టడంలో రేవంత్‌రెడ్డి ముందుంటున్నార న్నారు. నిరుద్యోగ యువత కొరకు ఆయన నాయకత్వంలో రాష్ట్రంలో చేపడుతున్న నిరసన కార్య క్రమాలకు ప్రజల మద్దతు పూర్తి స్థాయిలో ఉంటుందన్నారు. రాష్ట్రం నేడు కాంగ్రెస్‌పార్టీ వైపే చూస్తున్నద న్నారు. రేవంత్‌రెడ్డి సారథ్యంలో తెలంగాణాలో కూడా కాంగ్రెస్ జెండా ఎగరడం తథ్యమని సతీష్‌గౌడ్ అన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే

కేసముద్రం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

మండలంలో పలువురికి మంజూరైన సిఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే శంకర్‌నాయక్ శనివారం పంపిణి చేసారు. ఈమేరకు కేసముద్రంలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో చెక్కుల పంపిణి చేపట్టారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 15 మందికి సిఎం సహాయనిధి నుండి రూ.4.85 లక్షలు మంజూరు కాగా ఆ మొత్తాన్ని లబ్దిదారులకు చెక్కుల రూపంలో అందజేసారు. రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం పేదలను ఆదుకునే ప్రభుత్వమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు. ఈ సందర్భంగా రెండు రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందిన తహసిల్దార్ ఫరిదొద్దీన్ ఆత్మశాంతి కొరకు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ నీలం సుహాసినిదుర్గేష్, కమటం శ్రీనివాస్, దామరకొండ ప్రవీణ్, న త్య నా రా య ణ రా వు, రవిచందర్‌రెడ్డి, మోడెం రవీందర్, వీరునాయక్, హరీష్‌నాయక్, పార్టీ సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.



**మృతుని కుటుంబానికి సాయం..**

కేసముద్రం పట్టణానికి చెందిన పసుల నాగయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా ఎమ్మెల్యే శంకర్‌నాయక్ రూ.5వేలు ఆర్థికసాయంగా అందజేసిన మొత్తాన్ని స్థానిక బిఆర్ఎస్‌పార్టీ నాయకుడు నీలం దుర్గేష్ మృతుడి కుటుంబ సభ్యులకు అందజేసారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట స్థానిక బిఆర్ఎస్‌పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## గూడూరులో రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు



గూడూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

మండలంలో శనివారం ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. పండుగ సందర్భంగా ఆరోజు ఉదయం మండలంలోని వివిధ గ్రామాల నుండి తరలి వచ్చిన ముస్లిం సోదరులు పట్టణంలోని పాకాలవాగు ఒడ్డున ఉన్న ఈద్గా వద్ద ప్రత్యేక ఈద్ ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పరస్పరం ఆలింగనాలతో పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గా నుండి తిరిగి వచ్చిన తర్వాత కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులతో కలిసి సేమియా, మిఠాయిలు సేవించారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులు శుక్రవారం రాత్రి నెలవంక దర్శనంతో దీక్షలను విరమించారు. అదే రాత్రి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందును ఆరగించారు.

## ఆదర్శ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం

కేసముద్రం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

మండలంలోని కల్వల గ్రామానికి చెందిన ఆదర్శ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొని ప్రకటించారు. అధ్యక్ష, కార్యదర్శులుగా లింగాల పిచ్చయ్య, సింగంశెట్టి యాకాంతం, కోశాధికారిగా మాందాటి వెంకట్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా కొంతం శ్రీను, ఉపాధ్యక్షుడిగా గంట రామెహన్‌రెడ్డిలు ఎన్నికైనట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటి ఆధ్వర్యంలో ఇటీవలే కేసముద్రం మార్కెట్ కమిటి డైరెక్టర్‌గా ఎన్నికైన గ్రామానికి చెందిన కూన భద్రా ద్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోపి, రాము, శ్రీనివాస్, సునిల్, వేలాద్రి, భాస్కర్, నరేష్, రాము పాల్గొన్నారు.

## న్యూడెమోక్రసీ ఆవిర్భావ దినోత్సవ వేడుక



కేసముద్రం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

కేసముద్రం మండలంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఆ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈమేరకు కేసముద్రంతో పాటు మండలంలోని ధనసరి, ఉప్పరపల్లి, అర్పనపల్లి గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాల్లో పార్టీ మండల కార్యదర్శి బొమ్మనబోయిన అనసూర్య పార్టీ జెండాలు ఎగురవేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోడీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. కేంద్రం అవలంబిస్తున్న విధానాలపై ధ్వజమెత్తారు. ప్రజల సమస్యల పరిష్కారం కొరకు, శ్రమకు తగిన ఫలితం, దోపిడిలేని వ్యవస్థ కొరకు న్యూడెమోక్రసీ పోరాడుతుందన్నారు. మార్క్సిస్టు మహోపాధ్యాయుడు లెనిన్ జన్మదినం సందర్భంగా పార్టీ పుట్టినరోజు జరుపుకుంటున్నామన్నారు. ఈ వేడుకల్లో ఎన్డీ నాయకులు చిట్టిమల్ల అశోక్, చంద్రమౌళి, సజ్జనపు సరస్వతి, హనుమంతు, బట్టు వెంకన్న, బబ్బూరి వెంకన్న, పిన్నోజు నర్సమ్మ, సజ్జనపు సుదర్శన్, రమేష్, వెంకటలక్ష్మి, వసంత, మంజుల, జయపాల్‌రెడ్డి, వీరు, రాజు, కట్టమల్లు పాల్గొన్నారు.

## గురుకుల డిగ్రీ ప్రవేశ పరీక్షలో ప్రతిభ



కేసముద్రం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

వచ్చే విద్యా సంవత్సరానికి గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశం కొరకు నిర్వహించిన పరీక్షల్లో ఇనుగుర్తి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలకు చెందిన ఇంటర్ విద్యార్థిని నలమాస సిరి రాష్ట్ర స్థాయిలో ఆరవ ర్యాంకు సాధించి ప్రతిభను ప్రదర్శించింది. తన కళాశాల విద్యార్థిని రాష్ట్ర స్థాయి ర్యాంకును సాధించడం పట్ల ఆ గురుకులం ప్రిన్సిపాల్ విజయలలిత, వైస్ ప్రిన్సిపాల్ వెంకయ్యలతో పాటు అధ్యాపక, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసి బాలికను అభినందించారు.

## నామాలపాడులో పెంకుల ఫ్యాక్టరీ దగ్ధం

బయ్యారం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



బయ్యారం మండలం నామాలపాడులోని ఓ పెంకు ఫా ్యక్టరీ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల సంభవించిన అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది. ఈ సంఘటన శనివారం జరిగింది. ఈ హఠాత్పరిణామానికి ఫ్యాక్టరీలో పని చేస్తున్న కార్మికులంతా భయాందోళనలకు గురై తలోదిక్కుకు పరుగులు తీసారు. వెంటనే అగ్నిమాపక కేం ద్రానికి సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పే ప్రయత్నం చేసారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందన్నదానిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం గ్రామశివారులోని షెడ్‌వెల్ పెంకు ఫ్యాక్టరీలో శనివారం సాయంత్రం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ సంభవించి ఒక్కసారిగా మంటలు రావడంతో ఫా ్యక్టరీ దగ్ధమైంది. దీనతో ఫ్యాక్టరీ యాజమాన్యానికి భారీ నష్టమే సంభవించినట్లు అంచనా వేస్తున్నారు.

# ప్రజల మధ్య మతచిచ్చు పెడుతున్న బిజెపి

## మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**తొర్రూరు రూరల్, ఏప్రిల్22, ప్రభాతవార్త**

నిత్యం ప్రజల మధ్య మతచిచ్చు పెడుతూ రాజకీయ లబ్ధికోసం బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం డివిజన్‌కేంద్రంలోని రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతూ అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కుల,మతాలకు అతీతంగా పండుగలను జరుపుకోవడం జరుగుతుందని అందుకే ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు బిజెపి చేస్తున్న కుట్రలను తిప్పికొట్టేందుకే రాష్ట్రంలో సర్వమత సమరస్యాన్ని పెంపొందిస్తున్నారన్నారు. గత నెల రోజుల నుండి ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు, దైవప్రార్థనలు శాంతి సామరస్యానికి వేదికలు మత సామరస్యానికి ప్రతీక కావాలని కోరారు. ప్రభుత్వ ప్రజల పండులను నిర్వహించే గొప్ప సంస్కృతి కేసీఆర్ మొదలు పెట్టారని గుర్తుచేశారు. ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట వేస్తూ రంజాన్ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తూ ప్రతి యేటా రంజాన్ కానుకగా దుస్తులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా షాదీముబారక్ పథకం ద్వారా ఎంతోమంది నిరుపేద ముస్లింల వివాహాలకు తోడ్పాటు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల ఆర్థికత కోసం..మహిళ సమ్మాన్ సేవింగ్ స్కీం

## కేంద్ర బడ్జెట్‌లో ప్రతిపాదన, చిన్న మొత్తాల పొదుపు పథకం

## ఆర్థిక ప్రయోజనాల కోసం తపాలశాఖ ద్వారా సేవలు ముమ్మరం

## గంగారం పోస్టాఫీస్ పరిధిలో అవగాహన సదస్సు



**కాటారం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

దేశంలోని ప్రతి మహిళ, బాలిక మహిళా సమ్మాన్ సేవింగ్ స్కీంను పొందవచ్చునని గంగారం బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ కుదుదుల కిష్టయ్య తెలిపారు. డిపాజిట్ కనిష్టంగా రూ.1000, గరిష్టంగా రూ.2లక్షలు దాటకుండా పొందవచ్చునని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో, దేశంలో మహిళ ఆర్థికంగా ధృడత్వం కావాలని, ప్రజలు అవసారాల నిమిత్తం ఖర్చులు చేసి నష్టపోతున్నారని కావున ప్రభుత్వం ఏదో విధంగా పొదుపు అకౌంట్లు కావాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిపారు. దేశంలోని ప్రతి మహిళ సమీప పోస్టాఫీసులో సమ్మాన్ ఖాతా తెరిచి ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. ఇందులో తక్కువ డిపాజిట్ రూ.1000చెల్లిస్తే 160వడ్డీ, రూ.5000చెల్లిస్తే 801వడ్డీ, రూ.25వేలకు 4006వడ్డీ, రూ.1లక్షకు 16022 వడ్డీ రేటు అని తెలిపారు. అదేవిధంగా వడ్డీరేటు సంవత్సరానికి 2,32,044పొందవచ్చునని తెలిపారు. దేశ ప్రజల ప్రయోజనం దృష్ట్యా అందులో మహిళల కోసం నూతనంగా ప్రవేశపెట్టిన మహిళ సమ్మాన్ ఖాతా ద్వారా అధిక వడ్డీ పొందాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిపారు. అనవసర ఖర్చులు ఆదా చేసి పొదుపు ద్వారా మహిళలు అభివృద్ధి పొందాలని ప్రభుత్వం కోరుతున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు బుర్రి శ్రీనివాస్, యంఐలు రాజ యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

# భట్టి పాదయాత్రను విజయ వంతం చేయండి

## మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి

**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 22:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన హాథ్ జోడో యాత్ర లో భాగంగా సిఎల్పీ నేత భట్టి విక్రమార్క నిర్వహిస్తున్న పీపుల్స్ మార్చ్ పాద యాత్రను విజయ వంతం చేయాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నెల 24 సోమవారం రోజున హుస్నాబాద్ నియోజక వర్గం ఎల్క తుర్తి మండలం లోని గుంటూరు పల్లి వద్ద ఉదయం 9 గం. లకు ప్రారంభమై ఆరేపల్లి క్రాస్ మీదుగా బావు పేట వరకు భట్టి పాదయాత్ర సాగుతుందని ప్రవీణ్ రెడ్డి తెలిపారు. ఆ తర్వాత వర్ధన్న పేట నియోజక వర్గం లోని ఎల్లాపూర్ మీదుగా హసన్ పర్తి మండల కేంద్రానికి భట్టి పాద యాత్ర చేరుకుంటుందని కాంగ్రెస్ కార్యకర్త లు అధిక సంఖ్యలో పాలుగోని విజయవంతం చేయాలని ప్రవీణ్ రెడ్డి తెలిపారు.



# సాంకేతికతను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి జె.సురేందర్ రెడ్డి

## సెయార్ ఫోర్టల్ ద్వారా సెల్‌ఫోన్ రికవరీ చేసిన కాటారం పోలీసులు

## అభినందించిన ఎస్పి జె.సురేందర్ రెడ్డి




**కాటారం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ సహాయంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం పోలీసులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను తక్కువ సమయంలో బాధితుడికి అప్పగించారు. జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన రాకేష్, కాటారంలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. గోదావరిఖనికి వెళ్లుండగా మార్గమధ్యలో సెల్‌ఫోన్ మిస్సవ్వగా, బాధితుడు సెయార్ ఫోర్టల్ ద్వారా సెల్ ఫోన్ నంబర్‌ను సంబంధిత వెబ్సైట్‌లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందుపర్చడంతో సంబంధిత సెల్‌ఫోన్ గంటల వ్యవధిలో కాటారం పోలీసులు శుక్రవారం పట్టుకోగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పి జే.సురేందర్ రెడ్డి రాకేష్‌కు సెల్‌ఫోన్‌ను అందజేశారు. ఈసందర్భంగా ఎస్పీ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రజలు తమ సెల్‌ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వారు సెయార్ ఫోర్టల్ ద్వారా మొబైల్‌కు సంబంధిత వివరాలు సంబంధిత వెబ్సైట్‌లోకి వెళ్లి అందులో పూర్తిగా పొందుపర్చాలని, అలా చేసినట్లయితే త్వరగా వారి సెల్‌ఫోన్‌ను పట్టుకోవడం జరుగుతుందని, ఈసాంకేతికతను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పి వి.శ్రీనివాసులు, కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, ఎస్ఐ చంద్రగిరి శ్రీనివాస్, ఐటీకోర్ సిబ్బంది వేణు, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 24న ఖమ్మం సభను విజయవంతం చేయండి

## మాజీ కేంద్ర మంత్రి బలరాంనాయక్



**నెల్లికుదురు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

ఈ నెల 24న నిరుద్యోగ దీక్షతోపాటు టిఎస్‌పిఎస్ పేపర్‌లీకేజిని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఖమ్మంలో నిర్వహించ తలపెట్టిన సభను విజయవంతం చేయాలని మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ....తెలంగాణ ప్రభుత్వం ప్రజాసమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. కేసిఆర్ ప్రభుత్వం అబద్దాలతో పాలనకొనసాగిస్తుందన్నారు. కేసిఆర్ పాలనలో ఏవర్గానికి చెందిన ప్రజలు సంతృప్తిగా లేరన్నారు.వచ్చే ఎన్నికల్లో కేసిఆర్ ప్రభుత్వాన్ని ఓడించి, కాంగ్రెస్ పార్టీని గద్దెనెక్కించడానికి ప్రజలు ఉవ్విళ్ళూరుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో వచ్చే ప్రభుత్వం కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యం రాబోతుందన్నారు. మహబూబాద్ పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు సైనికుల్లా ఖమ్మం సభకు బయల్దేరి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఎస్ వెంకటేశ్వర్లు,ఓబిసి జిల్లా అధ్యక్షులు మేకల వీరన్న,ఓబిసి మండల అధ్యక్షులు వరిపెల్లి పూర్ణచందర్, పార్టీ మండల అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్,రత్నాపురం యాకయ్య,చల్ల యాకయ్య,ఆకుల కొంరెల్లితోపాటు పలువురు పాల్గొన్నారు.

# భద్రకాళి బ్రహ్మోత్సవాల్లో కుటుంబ సమేతంగా ఎంపీ వద్దిరాజా రవిచంద్ర



**వరంగల్ ప్రభాతవార్త ఏప్రిల్ 22:**

ఓరుగల్లు కొంగు బంగారమైన శ్రీ భద్రకాళి భద్రేశ్వర్ల కళ్యాణ బ్రహ్మోత్సవములలో భాగంగా మున్నూరుకాపు కుల బాంధవులచే ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమానికి మున్నూరుకాపు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర విజయలక్ష్మి దంపతులు తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో వేద ఆశీర్వచనం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి తెలంగాణ రాష్ట్ర జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వి.ప్రకాష్, తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ తో పాటు మున్నూర్ కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్, జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య పటేల్, ఎంపీ రవిచంద్ర సోదరుడు వద్దిరాజు వెంకటేశ్వర్లు ఉమామహేశ్వరి దంపతులు మున్నూరు కాపు బాంధవులు పాల్గొన్నారు.

# వడగండ్లతో రైతుకు కడగండ్లు..

**బచ్చన్నపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :**

శనివారం తీవ్రంగా వీచిన ఈదురుగాలులు, వడగండ్ల వర్షానికి మండలం మొత్తం కూడా అతలాకుతలమైంది. మండలంలోని అన్ని గ్రామాలలో వరిపంట రైతులు పంటలనునష్టపోయి ప్రభుత్వం తమను ఆదుకోవాలంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో తీవ్రంగా వీచిన ఈదురుగాలులు, వడగండ్లు సృష్టించిన భీభత్సానికి మండలంలోని నాగిరెడ్డిపల్లి, కొన్నె, పడమటికేశ్వాపూర్, కట్కూరు, ఆలింపూర్, గంగాపురం, బచ్చన్నపేట, పోచన్నపేట, మన్‌సాన్‌పల్లి గ్రామాలలో పంటలను సాగుచేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. అంతేగాకుండా విద్యుత్‌స్తంభాలు నేలకూలాయి. మండలంలో వరి, మొక్కజొన్న పంటలైన వాటి పంటలు ప్రస్తుతం కోత దశలో ఉండడంతో శనివారం కురిసిన అకాల వర్షంతో చెట్లు విరిగి నేలమట్టం కావడంతో రైతులు లబోదిబోమంటున్నారు. అప్పులు చేసి పంటలను సాగు చేయడంతో కోతదశలోని పంటలను ఒక్కసారిగా వడగండ్ల వానతో నష్టపోవడంతో రైతులు నష్టాల ఊబిలో కూరుకపోతున్నారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి తమను ఆదుకోవాలని వరిపంటల రైతులు ప్రభుత్వంను కోరుతున్నారు. వేల ఎకరాలకు పైగా వరిపంట నష్టపోవడంతో మామిడి చెట్లు విరిగి మొక్కలు గాలికి కొట్టుకపోవడంతో రైతులు తీవ్రనష్టం వాటిల్లిందని బోరుమన్నారు. అకాల వర్షంతో నష్టపోయిన పంటల రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని, అప్పులు చేసి పంటలను సాగుచేయడంతో అకాల వర్షం కారణంగా దిగుబడి దశలోనే పంటలు నేలమట్టం కావడంతో తీవ్రంగా నష్టపోయామని, పంటనష్టాన్ని గుర్తించి తమను ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.